

పెన్ పవర్
ప్రకాశం

## అన్నం పెట్టే రైతులు పై

# కేసులు పెడతారా

**కరేడు గ్రామ రైతులకు మేమున్నాం**

**కరేడు గ్రామ రైతుల భూముల జోలికొస్తే సహించం -పోలీసుల తీరుపై ఆగ్రహం**

**సిపిఐ వామపక్షాల ఆధ్వర్యంలో జూలై 2న కరేడు గ్రామపంచాయతీ సందర్శన -కే వి వి ప్రసాద్**

**కందుకూరు పెన్ పవర్, జూన్ 30**

అన్నం పెట్టే రైతులపై కేసులు పెట్టడం ఎంతవరకు న్యాయమని ఇది కూటమి ప్రభుత్వానికి పరాకాష్ట అని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే వి వి ప్రసాద్ మండిపడ్డారు. సోమవారం కరేడులో గ్రామ రైతులను కలిసిన ఆయన వారి ఆవేదనను విన్న తర్వాత ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. అనంతరం కందుకూరు పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో మాత్రం మేము రైతు పక్షపాతులమని నమ్మబలికి గెలిచిన అనంతరం కార్పోరేట్ శక్తులకు ఊడిగం చేస్తూ రైతులను ఇబ్బందులు పెట్టడం ఎంతవరకు న్యాయమని ఆయన ప్రశ్నించారు. కరేడు గ్రామ రైతులకు న్యాయం జరిగేంతవరకు వారి వెంట మేము నడుస్తామని ఆయన తెలిపారు. ఏ ప్రభుత్వం వచ్చినా పోలీసులను అడ్డుపెట్టుకొని పాలన సాగించటం సర్వసాధారణమైందని పోలీసులు కూడా అన్నం పెట్టే రైతులపై ప్రవర్తించిన తీరు సరికాదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. అభివృద్ధి పేరుతో రైతులను మోసం చేస్తూ కనీసం వారితో సమావేశం ఏర్పాటు చేసి వారి అభిప్రాయంతో సంబంధం లేకుండా నోటీసులను పంపించి భయభ్రాంతులకు గురి చేయటం మంచి పద్ధతి కాదన్నారు. రైతులకు ఉపయోగపడే పొలాలను అన్యాయంగా లాక్కొని కార్పోరేట్ శక్తులకు దారాదత్తం చేయటం సరికాదన్నారు. కరేడు పంచాయతీలో మూడు పంటలు పండుతాయి అని వాటి మీద రైతులు ఆధారపడి ఉంటారని, చేతివృత్తిదారులు మత్స్యకారులు సైతం రోడ్డున పడే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. దీనిని కూటమి ప్రభుత్వం పునరాలోచించి కరేడు ప్రాంతంలో ఇండో సోలార్ కంపెనీ ఏర్పాటు నిలిపివేయాలని రాష్ట్ర ప్రభుత్వంను డిమాండ్ చేశారు. కరేడు గ్రామ రైతుల భూములకు జోలికి వస్తే సహించేది లేదని ఎంతటి తీవ్రతర ఉద్యమానికి అయినా మేము సిద్ధంగా ఉన్నామని కరేడు గ్రామ రైతుల ఉద్యమంతో పాటు మా పయనం ఉంటుందని అన్నారు. జులై రెండవ తేదీ సిపిఐ సిపిఐ అనుబంధ వామపక్ష పార్టీలను ఏకం చేసి కరేడు పంచాయతీలో ఉన్న అన్ని గ్రామాలను సందర్శించడం జరుగుతుందని అనంతరం ఉద్యమ కార్యాచరణ రూపొందించుకొని కరేడు గ్రామ రైతుల కోసం పోరాటం చేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం ప్రకాశం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వి.హనుమారెడ్డి, కె.వీరారెడ్డి, కందుకూరు నియోజకవర్గ కార్యదర్శి బూసి సురేష్ బాబు, కావలి నియోజకవర్గ కార్యదర్శి నాగరాజు, వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి దర్గాబాబు, ఏఐటియుసి కందుకూరు నియోజకవర్గ కార్యదర్శి యర్రంశెట్టి ఆనందమోహన్ తదితరులు పాల్గొన్నారు.

## సూపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం ద్వారా

# ప్రజల్లోకి వెళ్ళాలి



**ప్రభుత్వం చేసిన సంక్షేమాన్ని ప్రజలు వివరించాలి.**

**మంత్రి గొట్టిపాటి పర్యటనను విజయవంతం చేయాలి**

**గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల...**

**గిద్దలూరు పెన్ పవర్ జూన్ 30**

సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం చేసిన సంక్షేమ పథకాలను అభివృద్ధిని ప్రజలకు వివరించి చెప్పాలని గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి తెలుగుదేశం శ్రేణులకు పిలుపునిచ్చారు. సోమవారం సాయంత్రం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆరు మండలాల ముఖ్య నాయకులతో నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే అశోక్ రెడ్డి మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తి అయిన సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలుగుదేశం కార్యకర్తలు ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం చేసిన అభివృద్ధి కార్యక్రమాలను, సంక్షేమాన్ని వివరించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. జూలై 2వ తేదీన ప్రారంభం కానున్న ఈ కార్యక్రమంలో ప్రతీ తెలుగుదేశం కార్యకర్త పాల్గొని ప్రతీ ఇంటికి వెళ్లి ప్రభుత్వం చేసిన మంచిని తెలియచేయాలన్నారు.. అదే విధంగా ప్రతీపక్ష పార్టీ చేసే తప్పుడు ప్రచారాలను కూడా తిప్పి కొట్టాలన్నారు. అదే విధంగా జూలై 4వ తదీన రాష్ట్ర విద్యుత్ శాఖమంత్రి గొట్టిపాటి రవికుమార్ గిద్దలూరు నియోజకవర్గంలోని రాచర్ల, కొమరోలు, కంభం మండలాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించి, సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా కంభం పట్టణంలో ఇంటింటికి తిరిగి ప్రభుత్వం చేసిన సంక్షేమాన్ని ప్రజలకు తెలుపనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి శ్రేణులు భారీ సంఖ్యలో పాల్గొని మంత్రికీ ఘన స్వాగతం పలికి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు, మార్కెట్ యార్డ్ చైర్మన్లు, సొసైటీ బ్యాంకు చైర్మన్లు, క్లస్టర్, యూనిట్, ఇంచార్జ్ లు, మండల నాయకులు, సర్పంచులు, ప్రజాప్రతినిధులు, తెలుగుదేశం శ్రేణులు పాల్గొన్నారు.

## విద్యుత్తు లైన్ల పైకి పెరిగిన

# చెట్ల కొమ్మలు నరికివేత

**విద్యుత్ సరఫరా నిలిపివేత కార్యక్రమాన్ని అవకాశంగా మలుచుకున్న విద్యుత్ శాఖ సిబ్బంది.**

**విద్యుత్ శాఖ సిబ్బంది ఆలోచనలకు అభినందిస్తున్న విద్యుత్ వినియోగదారులు.**





**కొమరోలు పెన్ పవర్ జూన్ 30**

విద్యుత్ సరఫరా నిలిపివేత సందర్భాన్ని అవకాశంగా తీసుకొని ప్రత్యేకంగా విద్యుత్ వినియోగదారులకు అసౌకర్యం కలగకుండా చెట్ల కొమ్మల నరికివేత కార్యక్రమాన్ని చేపట్టిన కొమరోలు పట్టణ విద్యుత్ శాఖ సిబ్బందిని వినియోగదారులు అభినందిస్తున్నారు. ఆర్ డి ఎస్ ఎస్ పథకం ద్వారా కొమరోలు, సూరవారిపల్లె, చింతలపల్లె ,రెడ్డిచర్ల ,బ్రాహ్మణపల్లె గ్రామపంచాయతీలలోని గ్రామాలలో గత వారం రోజులుగా కొత్త లైన్లు ఏర్పాటు చురుకుగా సాగుతున్నాయి .ఆ సందర్భంగా సదరు పంచాయతీలలోని గ్రామాలకు మూడు నుంచి నాలుగు గంటల పాటు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నారు. అయితే కొమరోలు పట్టణంలోని పలు వీధులలో గల విద్యుత్ లైన్ ల పైకి సమీపంలోని చెట్ల కొమ్మలు పెరిగి లైన్లకు ఇబ్బందులు కలిగిస్తున్నాయి. సదరు చెట్ల కొమ్మలను నరికి తొలగించేందుకు విద్యుత్ శాఖ సిబ్బంది గతంలో ఎల్ సి తీసుకుని ఆ కార్యక్రమాన్ని చేపట్టేవారు. దీనితో గంటన్నర నుంచి రెండు గంటల పాటు విద్యుత్ సరఫరా నిలిచిపోయి విద్యుత్ వినియోగదారులకు అసౌకర్యం కల్పించేది .అయితే కొమరోలు పట్టణ ఏ ఎల్ ఎం మాల్యాద్రి, జేఎల్ఎంలు సుబ్బరాయుడు, నూర్ అహ్మద్ లకు కొత్త ఆలోచన కలిగింది. ఎటు కొత్త లైన్ల ఏర్పాటులో భాగంగా మూడు నుంచి నాలుగు గంటల పాటు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నారని, అందువల్ల అదే సమయంలో చెట్ల కొమ్మలు నరికి వేత కార్యక్రమాన్ని చేపట్టగలిగితే విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగదని ,విద్యుత్ వినియోగదారులకు అసౌకర్యం కలుగకుండా ఉంటుందని భావించారు .కొత్త ఆలోచన వచ్చిన వెంటనే విద్యుత్ శాఖ సిబ్బంది విద్యుత్ సరఫరా నిలిపివేత సమయంలో చెట్ల కొమ్మల నరికివేత కార్యక్రమాన్ని ప్రారంభించి పూర్తి చేశారు. దీనితో చెట్ల కొమ్మలు నరికివేత కార్యక్రమాన్ని చేపట్టిన కొమరోలు పట్టణ విద్యుత్ శాఖ సిబ్బందిని విద్యుత్ శాఖ ఏఈ ఎం శ్రీనివాసులు, పట్టణ వినియోగదారులు అభినందించారు.

# సంక్షేమం అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకువెళ్దాం

**:సూపర్ సిక్స్ పథకాలను కచ్చితంగా అమలు చేస్తాం**

**:ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు**






**కందుకూరు పెన్ పవర్, జూన్ 30**

ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కందుకూరు నియోజకవర్గం లో చేసిన అభివృద్ధి సంక్షేమంపై సుపరిపాలన తొలి అడుగు ఇంటింటికి టిడిపి జులై 2 వ తేదీ నుంచి జరగనున్న కార్యక్రమం ద్వారా ప్రజలకు తెలియజేయాలని కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు పార్టీ నాయకులకు కార్యకర్తలకు తెలియజేశారు. కందుకూరు పట్టణ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సోమవారం సాయంత్రం సుపరిపాలన తొలి అడుగు ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం పై క్లస్టర్, యూనిట్, బూత్ ఇంచార్జ్ పార్టీ నాయకులు కార్యకర్తలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ముందుగా పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి ఎమ్మెల్యే పార్టీ నాయకులు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, యువ నాయకులు రాష్ట్ర మంత్రి నారా లోకేష్ జూలై 2వ తేదీ నుంచి సుపరిపాలన తొలి అడుగు ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం నిర్వహిస్తున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమం ద్వారా కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పుడు నుంచి కందుకూరు నియోజకవర్గం లో జరిగిన అభివృద్ధి సంక్షేమాన్ని ప్రజలకు పార్టీ నాయకులు కార్యకర్తల తెలియజేయాలని, ఇంకా ఏవైనా సమస్యలు ఉంటే గుర్తిస్తే వాటిని పరిష్కరించేందుకు కృషి చేద్దామని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పార్టీ నాయకులకు కార్యకర్తలకు తెలియజేశారు. రాష్ట్రం ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రమే ఉన్నప్పటికీ ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చటానికి కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉందని, కానీ ప్రతిపక్షం లో మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి రాష్ట్రంలో అభివృద్ధిని చూసి ఓర్చుకోలేక, లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని ఎమ్మెల్యే విమర్శించారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు మనపై ఎంతో నమ్మకంతో అత్యధిక సీట్లతో కూటమి ప్రభుత్వ ఏర్పాటుకు కృషి చేశారని, వారి నమ్మకాన్ని నిలబెడుతూ పరిపాలన సాగిస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారధ్యంలో మేనిఫెస్టోలో చెప్పిన విధంగా సూపర్ సిక్స్ కార్యక్రమాలను కచ్చితంగా అమలు చేస్తామని తెలియజేశారు.రాష్ట్రంలో గత ప్రభుత్వం రద్దు చేసిన అనేక సంక్షేమ పథకాలను తిరిగి కొనసాగిస్తూ, ఇచ్చిన మాట ప్రకారం ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుకుంటే అంత మందికి తల్లికి వందనం అమలు చేశామని, దీపం పథకం ద్వారా ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు అందజేస్తున్నామని, ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు పథకాన్ని శ్రీకారం చుడుతున్నామని , త్వరలో అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రైతులకు పెట్టుబడి సాయం కింద సంవత్సరానికి 20 వేల రూపాయలు అందజేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలియజేశారు. గత సార్వత్రిక ఎన్నికల్లో కందుకూరు నియోజకవర్గం లో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చటానికి సిద్ధంగా ఉన్నామని ఎమ్మెల్యే తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, కందుకూరు మండల పార్టీ అధ్యక్షులు బుస్సారెడ్డి కృష్ణారెడ్డి, వలేటివారిపాలెం మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం, గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, లింగసముద్రం మండల పార్టీ అధ్యక్షులు పూరిమెట్ల గురునాథం, పట్టణ టిడిపి అధ్యక్షులు మాజీ అధ్యక్షులు పిడికిటి వెంకటేశ్వర్లు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ ఉప్పుటూరి శ్రీనివాసరావు, షేక్ రఫీ, వడ్డెళ్ళ రవిచంద్ర క్లస్టర్, యూనిట్ బూత్, అన్ని గ్రామ వార్డు అధ్యక్షులు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# 30 పోలీస్ యాక్టు కొనసాగింపు

**క్రైం రిపోర్టర్ ఒంగోలు,పెన్ పవర్ జూన్ 30**

శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా ఒంగోలు సబ్ డివిజన్ పరిధిలో 2025 జూలై 01 నుండి జూలై 30 వరకు 30 పోలీస్ యాక్టు అమలులో ఉంటుందని ఒంగోలు డిఎస్పీ రాయపాటి.శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలియజేశారు. కావున ప్రజా సంఘాలు, యూనియన్లు, రాజకీయ పార్టీలు, సభలు, సమావేశాలు, ర్యాలీలు, ధర్నాలు పోలీస్ ఉన్నతాధికారులు అనుమతి లేనిదే నిర్వహించరాదని, నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తించిన యెడల వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని డిఎస్పీ తెలిపారు.

# కనిగిరిలో స్నేహహస్తం ఆధ్వర్యంలో ఉచిత భోజన వసతి



**కనిగిరి ఆర్సీఇంచార్జ్, పెన్ పవర్, జూన్ 30**

కనిగిరిలోని ప్రభుత్వ ఆసుపత్రిలో సోమవారం స్నేహహస్తం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత భోజన వసతి ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమం ద్వారా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు, వారి బంధువులకు, నిరాశ్రయులకు, మతిస్థిమితం లేని వృద్ధులకు ఆహారం అందించారు. ఈసందర్భంగా ట్రస్ట్ అధ్యక్షులు సుధీర్ బాబు మాట్లాడుతూ "ప్రతి సోమవారం అలాగే వారంలో మరో రోజు కూడా గర్భిణీ స్త్రీలు, డయాలసిస్ చేయించుకునే కిడ్నీ వ్యాధిగ్రస్తులు, పేద ప్రజలకు మా వంతు సేవ అందిస్తాం. ఆకలితో ఉన్న పేదవారికి ఆహారం ఇవ్వడం మా బాధ్యతగా భావిస్తున్నాం" అని తెలిపారు. కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది, స్నేహహస్తం సభ్యులు రహంతుల్లా, కాసిం పీరా తదితరులు పాల్గొన్నారు.

# గిద్దలూరు పట్టణ అభివృద్ధికి కృషి చేయాలి

## గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల



**గిద్దలూరు, పెన్ పవర్ జూన్ 30**

గిద్దలూరు పట్టణ అభివృద్ధికి ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి పేర్కొన్నారు . గిద్దలూరు మున్సిపల్ కార్యాలయంలో సోమవారం జరిగిన కౌన్సిల్ సమావేశలో పాల్గోన్న ఎమ్మెల్యే అశోక్ రెడ్డి మాట్లాడుతూ పట్టణంలో చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాల పై ప్రవేశపెట్టిన అజెండాలోని అంశాలను పరిశీలించి ఆమోదం తెలిపారు. మాట్లాడుతూ ఎన్డీయే కూటమి ప్రభుత్వం అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తుందని, నగరంలో పరిశుభ్రత, త్రాగునీటి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ప్లాస్టిక్ రహిత పట్టణంగా తీర్చిదిద్దాని కోరారు ఈ కార్యక్రమంలో కమీషనర్ రమణ బాబు పట్టణ కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గోన్నారు.

# రక్తదానంతో ప్రాణదాతలుగా నిలవండి

## - రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన శాసనసభ్యులు ఉగ్ర

**కనిగిరి ఆర్సీఇంచార్జ్, పెన్ పవర్, జూన్ 30**

మేఘా ఇంజనీరింగ్ లిమిటెడ్ ఎండి పీవీ కృష్ణారెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని, జననీ చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో అమరావతి గ్రౌండ్స్ లో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. రక్తదాన శిబిరాన్ని శాసన సభ్యులు డా. ముక్కు ఉగ్రనరసింహారెడ్డి గారు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. రక్తదానం ద్వారా అనేకమందికి ప్రాణవాయువు లభిస్తుందని, ప్రతి ఒక్కరూ రక్తదానంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. రక్తదాన శిబిరంలో 100 మంది పాల్గొనగా 90 మంది రక్తదానం చేశారు. కార్యక్రమంలో మేఘా జనరల్ మేనేజర్ వెంకన్న, రమేష్, ప్రాజెక్ట్ మేనేజర్ శ్రీనివాస్, ఇతర సిబ్బంది, నాయకులు పాల్గొన్నారు.



# మండలంలో మీ సేవలు అమూల్యం

## యం.పి.పి. కడప లక్ష్మీ





**గిద్దలూరు పెన్ పవర్ జూన్ 30**

మండలంలో మీరు అందచేసిన సేవలు అమూల్యం అని మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు కడప లక్ష్మీ పేర్కొన్నారు సోమవారం మండల పరిషత్ కార్యాలయము లో పంచాయతీ కార్యదర్శి వీరంరెడ్డి శివ శంకర్ రెడ్డి పదవీ విరమణ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, శంకర్ రెడ్డి మా పంచాయతీ లో కూడా అనేక సంవత్సరాలు పని చేసి ప్రజల మన్ననలు పొందారని, పనిలో ఎంతో నిబద్ధత కలిగిన వ్యక్తి అని కొనియాడారు, ఎప్పుడూ కూడా పనిలో నిర్లక్ష్యంగా అనేదిలేకుండా ప్రజలకు అందుబాటులో ఎంతో సమయస్ఫూర్తిగా వ్యవహరించి ప్రజల మన్ననలు పొందారని శంకర్ రెడ్డి ని కొనియాడారు, వారి శేష జీవితం ఎంతో ఆయురారోగ్యాలతో విలసిల్లాలని ఆకాంక్షించారు, అలాగే ఇక్కడ పనిచేస్తూ డిప్యూటి మండల పరిషత్ అభివృద్ధి అధికారి గా బదిలీ పై కొమరోలు వెళ్ళిన జె.సి. చెన్నారావు రాబోయే రోజుల్లో ఇంకా ఉన్నత పదవులు పొంది మంచి పేరు సంపాదించుకోవాలని తెలిపారు, అనంతరము సన్మాన గ్రహీతలు వీరంరెడ్డి శివ శంకర్ రెడ్డి , జె.సి. చెన్నారావు లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి రమణా రెడ్డి వ్యవహరించారు, ఈ కార్యక్రమంలో మాజీ మండల పరిషత్ అధ్యక్షులు కడప వంశీధర్ రెడ్డి, ఇంచార్జ్ డిప్యూటి మండల పరిషత్ అభివృద్ధి అధికారి రాఘవ రావు, సన్మాన గ్రహీతలు వీరంరెడ్డి శివ శంకర్ రెడ్డి, జె.సి. చెన్నారావు, సీనియర్ సహాయకులు సుబ్రమణ్య తీర్థులు, టైపిస్ట్ ప్రతాప్, పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు, యం.పి.టి.సి. సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నరేంద్ర మోడీ నాయకత్వం పైనే ప్రజలకు అపార నమ్మకం

## జిల్లా బిజెపి అధ్యక్షులు శ్రీనివాసులు స్పష్టం





**పొదిలి, పెన్ పవర్, జూన్ 30**

భారత ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వం పైనే ప్రజలకు అపారమైన నమ్మకం ఉందని బిజెపి జిల్లా అధ్యక్షులు సెగ్గం శ్రీనివాసులు చెప్పారు నరేంద్ర మోడీ 11 ఏళ్ల సుదీర్ఘ పాలన పురస్కరించుకొని దేశవ్యాప్తంగా వివిధ కార్యక్రమాలను నిర్వర్తిస్తున్నారు అందులో భాగంగా సోమవారం నాడు కొనకనమిట్ల మండలంలోని సిద్దవరం గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి శ్రీనివాసులు ముఖ్యఅతిథిగా విచ్చేశారు ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ నరేంద్ర మోడీ నేతృత్వంలో భారతదేశం అన్ని విధాల అభివృద్ధి పథంలో పయనిస్తుందన్నారు అలాగే భారతదేశం అన్ని రంగాల్లో ఎంతో అభివృద్ధి సాధిస్తుందని, ఇది భారతదేశ ప్రజలకు గర్వకారణమన్నారు భారత ప్రధాని నరేంద్ర మోడీ సారథ్యంలోనే భారతదేశ అభివృద్ధి అన్ని విధాల సాధ్యపడుతుందని శ్రీనివాసులు స్పష్టం చేశారు జిల్లా బిజెపి అధికార ప్రతినిధి బెల్లంకొండ విజయలక్ష్మి మాట్లాడుతూ భారతదేశంలో పేదరిక నిర్మూలనకై ప్రధాని నరేంద్ర మోడీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రపంచ స్థాయిలో వివిధ దేశాలు కీర్తిస్తున్నాయని చెప్పారు భారతదేశం ఇతర ఏ దేశాలకు తక్కువ కాకుండా రక్షణ రంగంలో దీటుగా నిలుస్తుంది అన్నారు భారతదేశ రక్షణ రంగాన్ని బలోపేతం చేసి న ఘనత ప్రధాని నరేంద్ర మోడీకే దక్కుతుందని విజయలక్ష్మి స్పష్టం చేశారు ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పివి కృష్ణారావు, సరోజినీ దేవి, ఎస్ శ్రీనివాస్, నరాల శ్రీనివాసరెడ్డి, మాకినేని అమరసింహ, కిలారి శ్రీనివాసులు, యుద్ధం మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# శాంతి భద్రతల పరిరక్షణ, నేర నియంత్రణే లక్ష్యంగా కార్డన్ - సెర్చ్ నిర్వహించిన ప్రకాశం పోలీసులు

## సరైన పత్రాలు లేని 29 ద్విచక్ర వాహనాలు స్వాధీనం







**త్రిపురాంతకం పెన్ పవర్ జూన్ 30**

ప్రకాశం జిల్లా పోలీస్ శాఖ శాంతి భద్రతల పరిరక్షణ, నేర నియంత్రణ, అసాంఘిక కార్యకలాపాల కట్టడే లక్ష్యంగా ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ.ఆర్ దామోదర్ ఐ.పి.యస్ ఆదేశాల మేరకు దర్శి డిఎస్పీ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో త్రిపురాంతకం సర్కిల్ పోలీస్ అధికారులు మరియు సిబ్బంది కలిసి సోమవారం ఉదయం కురిచేడు పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రతిజ్ఞపూరి కాలనీలో కార్డన్ అండ్ సెర్చ్ నిర్వహించారు. ఈ కార్డన్ - సెర్చ్ లో పోలీస్ లు ఆయా ప్రాంతాలోని అనుమానిత వ్యక్తులు/పాత నేరస్తుల ఇళ్లల్లో, గ్రామా శివారులు, ముఖ్యమైన కూడళ్లు, పలు షాప్ లలో డ్రోన్ కెమెరాలతో క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించారు. తనిఖీలో సరైన పత్రాలు లేని 29 బైకులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నేర నియంత్రణ, అసాంఘిక కార్యక్రమాల అడ్డుకట్టకి పోలీసు శాఖ నిర్వహించే కార్డన్ - సెర్చ్ ఆపరేషన్ కి ప్రజలు వంతు సహకారాన్ని అందించాలని పోలీసు అధికారులు కోరారు. వారి ప్రాంతంలో చట్ట వ్యతిరేక చర్యలు, అసాంఘిక కార్యకలాపాలు, అనుమానాస్పద వ్యక్తులకు సంబంధించిన ఏదైనా సమాచారం ఉంటే వెంటనే స్థానిక పోలీసులకు లేదా డయల్ 112/100 కు తెలియజేయాలని కోరారు. ఈ కార్డన్ %ఇ% సెర్చ్ లో త్రిపురాంతకం సీఐ అస్సన్, కురిచేడు ఎస్సై ఎం శివ, దొనకొండ ఎస్సై త్యాగరాజు, త్రిపురాంతకం ఎస్సై శివ బసవరాజు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# మండల సర్వసభ్య సమావేశం కోరం లేక వాయిదా

**చంద్రశేఖరపురం, పెన్ పవర్ జూన్ 30**

చంద్రశేఖరపురం పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశంనకు కోరం లేనందున వాయిదా పడినట్లు ఎంపీడీవో ఎల్ బ్రహ్మయ్య తెలిపారు సోమవారం మండల సర్వసభ్య సమావేశం ను నిర్వహించవలసి ఉండగా మధ్యాహ్నం 12 గంటల వరకు సమావేశపు హాలు నందు సంతకం చేయుటకు ఎంపీపీ మరియు ఒక్క ఎంపీటీసీ మాత్రమే హాజరైనారు. సమావేశం జరుగుటకు అవసరమైన కోరం లేనందున వాయిదా వేసి తిరిగి మంగళవారం అనగా జులై 1న నిర్వహించనున్నట్లు తెలిపారు.

# శ్రీ నారాయణస్వామికి ఆదివారం ఆదాయం రూ. 2,22,977లు



**చంద్రశేఖరపురం, పెన్ పవర్ జూన్ 30**

చంద్రశేఖరపురం మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన మిట్టపాలెం శ్రీ నారాయణ స్వామికి ఆదివారం ఆదాయం రూ 2,22,977 లు వచ్చి నట్లు శ్రీ నారాయణస్వామి వారి దేవస్థాన వ్యవస్థాపక ధర్మకర్త కొమ్మినేని చిన్న ఆదినారాయణ, నారాయణస్వామి వారి దేవస్థానం కార్యనిర్వాహణాధికారి గిరిరాజు నరసింహబాబు తెలిపారు. దర్శన టికెట్లు అమ్మకం ద్వారా ఆదాయం రూ.85,570 లు, లడ్డు ప్రసాదం అమ్మకం ద్వారా ఆదాయం రూ.37,750 లు , శాశ్వత అన్నదానమునకు ఆదాయం రూ.44,061 లు, పంచామృత అభిషేకములకు విరాళముల ద్వారా ఆదాయం రూ.33,096 లు, మహాప్రాకార నిర్మాణమునకు పామూరు మండలం దొడ్డ వెంకటపల్లి గ్రామమునకు చెందిన చల్లగాలి నారాయణ ధర్మపత్ని సుభాషిని రూ.22,500 లు అందజేసినట్లు తెలిపారు.

# రుణం పేరిట మోసం

## - గ్రీవెన్స్‌లో ఎస్పీ కి ఫిర్యాదు

## - పోలీసు గ్రీవెన్స్‌కు 83 ఫిర్యాదులు

**క్రైం రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ జూన్ 30**

జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం జరిగిన పోలీసు గ్రీవెన్స్ కు 83 ఫిర్యాదులు అందాయి. గవర్నమెంట్ లోన్ ఇప్పిస్తానని చెప్పి ఒంగోలు, మామిడి పాలానికి చెందిన ఒక వ్యక్తి రూ మూడు లక్షలు 3,00,000/- ) డబ్బులు తీసుకొని లోను ఇప్పించకపోగా తీసుకున్న డబ్బులు అడుగుతుంటే ఇవ్వటం లేదని మామిడి పాలానికి చెందిన ఒక వ్యక్తి జిల్లా ఎస్పీ కి ఫిర్యాదు చేశారు. బంగారపు నెక్లెస్ తయారు చేయిస్తానని నమ్మించి, తన వద్ద నుండి సంతనూతలపాడు గ్రామానికి చెందిన ఒక వ్యక్తి పలు దఫాలుగా రూ.1,77,000/- అడ్వాన్స్ గా తీసుకొని బంగారపు ఆభరణం మరియు డబ్బులు ఇవ్వకుండా మోసం చేశాడని సంతనూతలపాడు గ్రామానికి చెందిన ఒక వ్యక్తి ఫిర్యాదు చేశారు.జిల్లా ఎస్పీ ఫిర్యాదుదారుల అర్జీలను స్వీకరించి, వారితో ముఖాముఖీ మాట్లాడి వారి సమస్యల పూర్వాపరాలను అడిగి తెలుసుకుని, వాటిని చట్టపరిధిలో త్వరితగతిన పరిష్కరిస్తామని భరోసా కల్పించారు. ఈ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ సెల్ ఇన్స్పెక్టర్ దుర్గ ప్రసాద్, డీటీసి ఇనస్పెక్టర్ షమీముల్లా, ట్రాఫిక్ ఇనస్పెక్టర్ పాండు రంగారావు, ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఎస్సై జనార్దన్ రావు సిబ్బంది పాల్గొన్నారు.



# గొర్రెల మేకల పెంపకం దారుల సంక్షేమానికి ప్రభుత్వం అండ

## నట్ట నివారణ మందులు పంపిణీ కార్యక్రమంలో టిడిపి నాయకులు







**చంద్రశేఖరపురం,పెన్ పవర్ జూన్ 30**

చంద్రశేఖరపురం మండలంలోని దర్శిగుంటపేట పంచాయతీ పరిధిలోని బోడావులదిన్నె గ్రామంలో డీజీ పేట పశు వైద్యాధికారి డాక్టర్ మునీర్ ఆధ్వర్యంలో గొర్రెలు మరియు మేకలకు ముందస్తుగా నట్టల నివారణ తాపించడం జరిగింది ఈ కార్యక్రమంనకు ముఖ్యఅతిధులు గా ప్రకాశం జిల్లా గొర్రెల సహకార సంఘం అధ్యక్షులు తోడేటి గోపి, మండల టిడిపి అధ్యక్షులు డాక్టర్ బొమ్మనబోయిన వెంకటేశ్వర్లు, మండల టిడిపి సీనియర్ నాయకులు బొబ్బూరి రమేష్ పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పశు పోషకుల కోసం ప్రభుత్వము అన్ని విధాల సహకారం అందిస్తుందని, రాష్ట్ర పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో మేకలు గొర్రెలలో ముందస్తుగా నట్టల నివారణకు ప్రభుత్వము చేపట్టిన కార్యక్రమాన్ని రైతులు పెంపకం దారులు ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు జీవాలకు ఔషధాలను పూర్తిగా ఉచితంగా అందిస్తారని, స్థానిక పశుసంవర్ధక శాఖ అధికారులను మరియు సిబ్బందిని కలిసి జులై 10వ తేదీలోపు పశు పోషకులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు అనంతరం పశు వైద్య అధికారి డాక్టర్ మునీర్ పశు పోషకులకు నట్ట నివారణ కార్యక్రమంపై అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో గొర్రెల సంఘం సభ్యులు రాగసాని పుల్లయ్య, గ్రామంలోని పశు పోషకులు, గ్రామంలోని రైతులు, రైతు సేవ కేంద్రం పశు వైద్య సహాయకులు శివ నారాయణ, వినీత్, హనుమంతు, డి జి పేట సబార్డినేటర్ తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు

# పండుగకు షర్మిలను ఆహ్వానించిన సైదా





**పొదిలి, పెన్ పవర్, జూన్ 30**

పీర్ల పండుగకు రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైయస్ షర్మిలారెడ్డిని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా ఆహ్వానించారు మార్కాపురం నియోజకవర్గంలోని తుమ్మలచెరువు గ్రామంలో మతసామరస్యానికి ప్రతీకగా జరిగే పీర్ల పండుగ అత్యంత వైభవంగా జరుగుతుంది. ఈ పండుగను పునస్కరించుకొని సైదా విజయవాడలోని ఆంధ్ర రత్న భవన్లో షర్మిలారెడ్డిని సోమవారం నాడు కలుసుకొని మర్యాదపూర్వకంగా ఆహ్వానించారు అలాగే తుమ్మలచెరువు గ్రామంలో జరిగే పీర్ల పండగ ప్రాముఖ్యతను సైదా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు షర్మిల రెడ్డికి వివరించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కైపు కృష్ణారెడ్డి, తరులు పాడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ హుస్సేన్, జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు షేక్ మహబూబ్ వలి తదితరులు పాల్గొన్నారు.

# ఇంజనీరింగ్ కార్మికులకు జీవో నెంబర్ 36 ప్రకారం వేతనాలు ఇవ్వాలి: సిఐటియు




**మార్కాపురం రూరల్ పేన్ పవర్ జూన్ 30**

రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులకు జీవో నెంబర్ 36 ప్రకారం నెలసరి వేతనాలు పెంచాలని మార్కాపురం సిఐటియు నాయకులు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక మున్సిపాలిటీ కార్యాలయం వద్ద ఇంజనీరింగ్ కార్మికులు మోకాల మీద కూర్చుని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా పురపాలక సంఘాన్ని నమ్ముకుని ఇంజనీరింగ్ కార్మికులు చాలీచాలని వేతనాలను తీసుకుంటూ ప్రజలకు సేవలను అందిస్తున్నారని అన్నారు. ప్రభుత్వాలు మారిన మున్సిపాలిటీలలో పనిచేసే ఇంజనీరింగ్ కార్మికుల జీవితాలు మారడం లేదని అన్నారు. వారి వేతనాలు కూడా పెరగడం లేదని వాపోయారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి అనేక సంవత్సరాలుగా తమ వేతనాలు పెరుగుతాయని ఆశతో ఎదురుచూస్తున్న మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులకు జీవో నెంబర్ 36 ప్రకారం కనీస వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ప్రవేశపెట్టే అన్ని సంక్షేమ పథకాలు కార్మికులకు వర్తించేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇంజనీరింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ సరఫరా నిలిపివేతలో వెసులుబాటు

*కొమరోలు ,చింతలపల్లె, సూరవారిపల్లి పంచాయతీలలోని గ్రామాలకు జూలై 1 వరకు విద్యుత్ సరఫరా కొనసాగింపు.*

*రెడ్డి చర్ల ,బ్రాహ్మణపల్లె గ్రామ పంచాయతీలలోని గ్రామాలకు మంగళవారం కూడా ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేత.*

*వివరాలు వెల్లడించిన కొమరోలు విద్యుత్ శాఖ ఏఈ శ్రీనివాసులు.*





**కొమరోలు పెన్ పవర్ జూన్ 30**

కొమరోలు మండలంలోని కొమరోలు, చింతలపల్లి, సూరవారిపల్లె గ్రామపంచాయతీలలోని గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపివేతలో కొంత వెసులుబాటు కల్పించామని కొమరోలు విద్యుత్ శాఖ ఏఈ ఎం శ్రీనివాసులు తెలిపారు. మండలంలో అమలు జరుగుతున్న ఆర్డిఎస్ఎస్ పథకం ద్వారా కొత్త లైన్ల ఏర్పాటు చురుకుగా సాగుతున్నదని ఆయన తెలిపారు. అందులో భాగంగా కొమరోలు, చింతలపల్లి ,సూరవారిపల్లె గ్రామపంచాయతీ లోని గ్రామాలలో కొత్త లైన్లు ఏర్పాటు సాగుతున్నందువలన సదరు మూడు పంచాయతీల లోని గ్రామాలకు జూలై ఒకటో తేదీ మంగళవారం వరకు ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 11:30 వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లుగా గతంలో ప్రకటించామని ఆయన చెప్పారు. అయితే ఈ నెల 30 ,జూలై 1వ తేదీన రెండు రోజులపాటు రెడ్డి చర్ల, బ్రాహ్మణ పల్లె గ్రామపంచాయతీలలోని గ్రామాలలో కొత్త లైన్ల ఏర్పాటు కార్యక్రమం చేపట్టినందువల్ల కొమరోలు, సూరవారిపల్లె, చింతలపల్లె గ్రామపంచాయతీలలో కొత్త లైన్లు ఏర్పాటు పనులలో పాల్గొంటున్న కార్మికులు రెడ్డి చర్ల, బ్రాహ్మణ పల్లె పంచాయతీలలో నిర్వహిస్తున్న కొత్త లైన్లఏర్పాటులో సోమవారం నుంచి పాల్గొంటున్నారని ఆయన తెలిపారు .ఈ కారణంగా కొమరోలు, సూరవారిపల్లె ,,చింతల పల్లె పంచాయతీలోని గ్రామాలలో కొత్త లైన్లు ఏర్పాటు కార్యక్రమాలకు కొంత అవాంతరం ఏర్పడినందువల్ల, సదరు మూడు పంచాయతీలలోని గ్రామాలకు జూలై 1వ తేదీ వరకు విద్యుత్ సరఫరాను కొనసాగించేందుకు చర్యలు తీసుకున్నామని ఆయన వివరించారు .బ్రాహ్మణపల్లె, రెడ్డి చర్ల పంచాయతీలలో కొత్త లైన్లు ఏర్పాటు కార్యక్రమం పూర్తి అయిన వెంటనే ముందస్తుగా సమాచారం అందించి కొమరోలు, చింతలపల్లె, సూరి వారి పల్లె గ్రామపంచాయతీలలో కొత్త లైన్ల ఏర్పాటు కార్యక్రమాలు కొనసాగిస్తామని ఏఈ శ్రీనివాసులు తెలిపారు.

## అధికారులతో సమీక్ష నిర్వహించిన

# ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర



**చంద్రశేఖరపురం, పెన్ పవర్ జూన్ 30**

మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి వివిధ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు మండలంలో జరుగుతున్న అభివృద్ధి పనులు ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుపై అధికారులను అడిగి తెలుసుకున్నారు మండలంలోని ప్రతి శాఖ అధికారి తన విభాగానికి సంబంధించిన ప్రగతి నివేదికను ఎమ్మెల్యే ఉగ్ర నరసింహరెడ్డి కి అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వ సేవలు సమయానికి అందించడంలో అధికారులు మరింత చురుకుగా వ్యవహరించాలన్నారు సమస్యలు ఎదురైన చోట వెంటనే పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు మండల పరిధిలోని నిర్మాణంలో ఉన్న సచివాలయాలు, అంగన్వాడీ భవనాలను పూర్తిచేయాలని, మండలంలో త్రాగునీటి సమస్యలను పరిష్కరించేందుకు అవసరమైన గ్రామాలలో వాటర్ ప్లాంట్ ఏర్పాటు కోసం ప్రణాళికను రూపొందించాలని ఎంపీ గ్రాంట్ కింద మంజూరు చేయుటకు కృషి చేస్తానని, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం లో ప్రభుత్వం నిర్ణయించిన లక్ష్యాలను పూర్తిచేయాలని గ్రామాల్లో ఉపాధి హామీ పనులను వేగవంతం చేయాలని, రైతన్నకు 100 శాతం సబ్సిడి తో వివిధ రకాల పండ్ల తోటల ఏర్పాటుకు రైతులకు అవకాశం కల్పించిందని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు మండలంలోని గ్రామాలలో ప్రతి శాఖకు సంబంధిత సమస్యలను గుర్తించి జాబితా తయారు చేసి పంపించాలని అధికారులను ఆదేశించారు . డిజీ పేట నుండి కోనపల్లి కు వెళ్లే రహదారి నిర్మాణంనకు తారు రోడ్డు ట్రెండర్ల ప్రక్రియ పూర్తయినట్లు తెలిపారు అభివృద్ధి మరియు సంక్షేమ పథకాలలో ముందుకు నడిపేలా ప్రతి శాఖ సమన్వయంతో పనిచేయాలని అధికారులను ఆదేశించారు ఈ కార్యక్రమంలో డిఎల్డిఓ శ్రీనివాసులు రెడ్డి, ఎంపీడీవో బ్రహ్మయ్య, తహసిల్దార్ షేక్ మహమ్మద్ హుస్సేన్, మండల టిడిపి అధ్యక్షులు డాక్టర్ బొమ్మనబోయిన వెంకటేశ్వర్లు, మండల టిడిపి నాయకులు బొబ్బూరి రమేష్, యన్ సి మాలకొండయ్య, చెరుకుపల్లి వెంకటరెడ్డి, సర్పంచ్ శ్రీరామ్ పద్మావతి, లక్ష్మి దేవి,చావా చంద్రశేఖర్ వివిధ శాఖల అధికారులు, టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# వాసవి అమ్మవారికి ఒడి బియ్యం



**గిద్దలూరు పెన్ పవర్ జూన్ 30**

గిద్దలూరు పట్టణంలో వెలసిన శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారికి, శ్రీ పాతలనాగేశ్వర స్వామి దేవేరి పార్వతి దేవికి వాసవి మహిళా మండలి మహిళలు సోమవారం నాడు ఒడిబియ్యం సమర్పించారు. సాధారణంగా వివాహమైన స్త్రీమూర్తులకు ఒడిబియ్యం, ఆశాడపట్టి సమర్పించడం మన సంస్కృతి, సంప్రదాయం, కొన్ని ప్రాంతాల్లో ఆషాఢమాసంలో నవ మాతృ మూర్తులకు ఆశాడపట్టి సమర్పించి మొక్కులు చెల్లిచుకుంటారు ,మరికొన్ని ప్రాంతాల్లో బోనాలను సమర్పిస్తారు. ఆషాఢమాసంలో అమ్మవార్లకు పసుపు, కుంకుమ రవికెలు, బియ్యం బెల్లం ఒడిబియ్యలో సమర్పిస్తారు. ఇట్లా సమర్పించడం వలన అమ్మవార్ల ఆశీస్సులు అందజేసి ముత్తైదువులు కలకాలం సుఖ సౌఖ్యాలతో జీవిస్తామనే నమ్మిక ప్రఘాడంగాఉంది. ఆశాడం లో 9మంది అమ్మవార్లకు వాసవి మహిళామండలి మహిళలు ఒడిబియ్యం సమర్పిస్తున్నారు. అమ్మవార్లకు బియ్యం పసుపు ,కుంకుమ ,కొత్త బట్టలు,పూలు ,పండ్లు సమర్పిస్తారు .ఈకార్యక్రమం ప్రేమ , ఆప్యాయతలు తెలియజేసే ఒక విధానం ,స్త్రీల పట్లమనమిచ్చే గౌరవంగా భావించవచ్చు.వివాహం తరువాత స్త్రీ పుట్టింటికి దూరంగా కొత్త జీవితాన్ని ప్రారంభించడంతో ఆమె పట్ల తల్లిదండ్రులు సోదరులు చూపించే పేమ ఆప్యాయత .ఒడిబియ్యం మహాలక్ష్మి రూపం. అయితే ఇక్కడ అమ్మవార్లకు ఒడిబియ్యం సమర్పించడమంటే అమ్మవార్ల దివ్యాస్సీసులు పొందంకోసం అని భావించాలి.

# సీజనల్ వ్యాధులపట్ల జీవాల కాపరులు అప్రమత్తంగా ఉండాలి





**వలేటివారిపాలెం పెన్ పవర్ జూన్ 30**

సన్న జీవాల కాపరులు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని పోకూరు పశువైద్యశాల ఇన్చార్జ్ డాక్టర్. సుధాకర్ తెలిపారు. మండలంలోని అయ్యవారిపల్లి గ్రామంలో సోమవారం గొర్రెలకు, మేకలకు నట్టల నివారణ మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సన్న జీవాలు రోగాల బారీన పడినప్పుడు , పశుపోషకులకు ఎలాంటి అవసరమొచ్చిన పంచాయతీ పరిధిలోని రైతు సేవా కేంద్రంలో వెటర్నరీ అసిస్టెంట్ అందుబాటులో ఉంటారని వారిని సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీలర్ పాలేటి రవి, కూడలి భాస్కర్, మంచాల మల్లికార్జున, ఆవుల నరేష్, ఉప్పుటూరి మాల్యాద్రి, పశుపోషకులు తదితరులు పాల్గొన్నారు.

# మోడల్ స్కూల్ లో ఉపాధ్యాయులను నియమించాలి



**కనిగిరి ఆర్సీఇంచార్జ్, పెన్ పవర్, జూన్ 30**

కనిగిరి ఏపీ మోడల్ స్కూల్ కు ఉపాధ్యాయులను కేటాయించాలని కోరుతూ కనిగిరి ఆర్డీవో కి మోడల్ స్కూల్ తల్లిదండ్రుల కమిటీ విన్నవించింది. సోమవారం గ్రీవెన్స్ లో అర్జీ అందజేశారు. ఈసందర్భంగా కమిటీ చైర్మన్ పందిటి మోహన్ మాట్లాడుతూ పాఠశాలలో ఆరో తరగతి నుంచి 8వ తరగతి వరకు 300 మంది విద్యార్థులు చదువుతున్నారని, ముగ్గురు ఉపాధ్యాయులు లేని కారణంగా తరగతులు సరిగా జరగట్లేదని అందుకు తగిన ఉపాధ్యాయులను టీజీటీ తెలుగు, టీజీటీ ఇంగ్లీష్, టీజీటీ సోషల్ ను మోడల్ స్కూల్కు కేటాయించాలని కోరారు. గత నెలలో బదిలీల కారణంగా ఎక్కడ పని చేస్తున్నా ఉపాధ్యాయులు వేరే ప్రాంతానికి వెళ్లిపోవడంతో కనిగిరి మోడల్ స్కూల్ కు రావలసిన ఉపాధ్యాయులను నియమించకపోవడంతో విద్యార్థులు ఆయా సబ్జెక్టులపై ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కనుక వెంటనే కనిగిరి మోడల్ స్కూల్ కి ఉపాధ్యాయులు నియమించి విద్యార్థులకు విద్యాపరంగా ఇక్కట్లు కలగకుండా చూడగలరని కోరారు. కార్యక్రమంలో బోస్, సత్యం, సమద్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్య.. భవిష్యత్ తరాలకు నాంది

**కందుల వసంత లక్ష్మి**







**మార్కాపురం ఆర్.సి ఇంచార్జ్ పెన్ పవర్ జూన్ 30**

భవిష్యత్ తరాలకు అందించగలిగే గొప్ప బహుమతి ఏదైనా ఉందంటే అది విద్య మాత్రమేనని అలాంటి విద్య పేదరికం కారణంగా ఏ పిల్లవాడు చదువుకి దూరం కాకూడదని కందుల వసంతలక్ష్మి అన్నారు. సోమవారం పట్టణంలోని 31వ వార్డులో తల్లికి వందనం లబ్ధిదారులతో ఆమె ప్రత్యేక సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి విద్య అందించాలనే లక్ష్యంతోనే కుటుంబంలో ఎంతమంది పిల్లలు ఉన్నా అందరికీ తల్లికి వందనం అందజేయడం జరిగిందన్నారు. విద్యాభ్యాసం అందిస్తేనే ఉత్తమ భావి భారత పౌరులు తయారవుతారని అన్నారు. ప్రతి పేద విద్యార్థి చదువుకునేందుకు పేదరికం అడ్డు రాకూడదనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆలోచించారని తెలిపారు. అనంతరం చంద్రబాబు నాయుడు, లోకేష్, పవన్ కళ్యాణ్, మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి చిత్రపటాలకు మహిళలు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి తల్లులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికే ప్రాధాన్యత

**మీకోసం కార్యక్రమానికి అందిన అర్జీలను పరిశీలించి వాటి పరిష్కారానికి సత్వర చర్యలు.**

**కొమరోలు తాసిల్దార్ భాగ్యలక్ష్మి.**






**కొమరోలు పెన్ పవర్ జూన్ 30.**

మీకోసం కార్యక్రమానికి అందుతున్న అర్జీలను పరిశీలించి వాటి పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకుంటున్నామని కొమరోలు తాసిల్దార్ జి భాగ్యలక్ష్మి తెలిపారు. కొమరోలు తాసిల్దార్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (మీకోసం) కార్యక్రమానికి నాలుగు అర్జీలు అందాయని ఆమె తెలిపారు. ప్రతి సోమవారం తమ కార్యాలయంలో నిర్వహిస్తున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ మీకోసం కార్యక్రమానికి అందుతున్న అర్జీలను పరిశీలించి వాటి అర్హత ఉన్న వాటి పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకుంటున్నామన్నారు. రెవెన్యూ శాఖ పరంగా అందుతున్న అర్జీలను తాము పరిశీలిస్తుండగా, ఇతర శాఖలకు సంబంధించిన అర్జీలను ఆయా శాఖల అధికారులకు అందజేసి వాటి పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలని కోరుతున్నామని చెప్పారు. ప్రతి సోమవారం తమ కార్యాలయంలో నిర్వహిస్తున్న మీకోసం కార్యక్రమాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తాసిల్దార్ భాగ్యలక్ష్మి కోరారు. ఆ కార్యక్రమంలో వివిధ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుడు శ్రీనివాసులు దాతృత్వం

## సొంత నిధులతో వంటశాల గది నిర్మాణం

### - శ్రీనివాసులు కి పలువురు అభినందనలు -ప్రారంభించిన కందుల రామిరెడ్డి







**మార్కాపురం రూరల్ పెన్ పవర్ జూన్ 30**

సొంత నిధులతో ఉపాధ్యాయుడు శ్రీనివాసులు పాఠశాలలో వంటగది నిర్మించి తన దాతుత్వాన్ని చాటుకున్నారని నియోజకవర్గ టిడిపి ముఖ్య నాయకుడు కందుల రామిరెడ్డి అన్నారు. మండలంలోని బోడపాడు ఎంపీపీ పాఠశాలలో ఉపాధ్యాయుడు శ్రీనివాసులు సొంత నిధులతో నిర్మించిన వంటగదిని సోమవారం నియోజకవర్గ టిడిపి నాయకులు కందుల రామిరెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జాకబ్, ఉపాధ్యాయులు శ్రీనివాసులు, రవి, సురేఖ, బోడపాడు గ్రామ టిడిపి నాయకులు బొగ్గ శేఖర్ రెడ్డి, గొల్లమారు మహేశ్వర్ రెడ్డి,టిడిపి నాయకులు మాలపాటి వెంకటరెడ్డి, గ్రామ టిడిపి నాయకులతో కలిసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం గదిలో ఏర్పాటుచేసిన దేవత మూర్తుల చిత్రపటాలకు కొబ్బరికాయలు కొట్టి పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కందుల రామిరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల లో నాణ్యమైన విద్యను విద్యార్థులకు అందించడం ఎంతో ఆనందదాయకమని తెలిపారు. మార్కాపురం పరిసర ప్రాంతాలలోనే బోడపాడు ఎంపీపీ పాఠశాలకు ప్రత్యేకత ఉందని ఆ ప్రత్యేకత ఉపాధ్యాయులు శ్రీను సార్ ద్వారా వచ్చిందని తెలిపారు. పాఠశాల, విద్యార్థుల అభివృద్ధి కోసం తమ వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందిస్తామని హామీ ఇచ్చారు. విద్యార్థులు విలువలతో కూడిన విద్యను అభ్యసించి జీవితంలో ఉన్నతంగా రాణించాలని ఆకాంక్షించారు. పాఠశాలలో విద్యార్థులకు వడ్డిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వంలో విద్యార్థులకు నాణ్యమైన శుచి, రుచికరమైన, భోజనాన్ని అందిస్తుందని తెలిపారు. ప్రధానోపాధ్యాయులు జాకబ్ మాట్లాడుతూ విద్యార్థులు మంచి ప్రతిభను



కనబరచుటకు, పాఠశాలలో ఆధునీకరణ వసతుల కల్పనకు ఉపాధ్యాయులు శ్రీనివాసులు కృషి చేస్తున్న కృషి స్ఫూర్తిదాయకమని అన్నారు. ఉపాధ్యాయులు శ్రీనివాసులు మాట్లాడుతూ బోడపాడు ఎంపీపీ పాఠశాల లో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడం కోసం నిరంతరం కృషి చేస్తుంటానని తెలిపారు. ఈ పాఠశాలలో బోడపాడు గ్రామ విద్యార్థులతోపాటు మార్కాపురం పట్టణం నుండి కూడా 40 మంది విద్యార్థులు, పరిసర ప్రాంతాల నుండి సుమారు 20 గ్రామాల నుండి విద్యార్థులు ఈ పాఠశాలలో చేరుతున్నారన్నారు. తాను పాఠశాలకు బదిలీ అయినప్పుడు 30 మంది విద్యార్థులతో ఉందని ప్రస్తుతం 130 మంది విద్యార్థులను చేశామని తెలిపారు. ఉపాధ్యాయులు సురేఖ, టిడిపి నాయకులు గాయం వెంకట్ నారాయణ రెడ్డి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ టిడిపి నాయకులు డీలర్ గంగిరెడ్డి రామకృష్ణారెడ్డి, పోతిరెడ్డి సుబ్బారెడ్డి, సాదుల శేఖర్, చైతన్య రెడ్డి, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రాథమిక హక్కుల పై

# అందరూ అవగాహన కలిగి ఉండాలి

**రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులు అందరికీ అందాలి.**

**కొమరోలు ఎస్సై నాగరాజు.**





**కొమరోలు పెన్ పవర్ జూన్ 30.**

రాజ్యాంగం కల్పించిన హక్కులపై ప్రజలందరూ అవగాహన కలిగి ఉండాలని డిప్యూటీ తాసిల్దార్ వెంకటయ్య ,ఎస్సై నాగరాజు పేర్కొన్నారు. కొమరోలు మండలం పోసుపల్లిలోని ఎస్సీ కాలనీలో సోమవారం భారత రాజ్యాంగం కల్పించిన హక్కులపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రత్యేక సదస్సు నిర్వహించారు .ఆ కార్యక్రమానికి రెడ్డి చర్ల సర్పంచ్ ఉమాదేవి అధ్యక్షత వహించగా కొమరోలు డిప్యూటీ తాసిల్దార్ వెంకటయ్య నాగరాజు ,కొమరోలు ఎంఈఓ 2 బొర్ర వెంకటరత్నం, తదితరులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఆ సందర్భంగా డిప్యూటీ తాసిల్దార్ వెంకటయ్య మాట్లాడుతూ, స్వేచ్ఛ స్వాతంత్రపు హక్కు, సమానత్వ హక్కు, పీడనాన్ని నిరోధించే హక్కులు, మత స్వాతంత్రపు హక్కులు ,విద్య, సాంస్కృతిక హక్కులు ,,రాజ్యాంగ పరిరక్షణ హక్కులు తదితర అన్ని రకాల హక్కులు భారత పౌరులకు అందరికి సమానంగా వర్తిస్తాయని అన్నారు. అందువల్ల ప్రజలందరూ భారత రాజ్యాంగం కల్పించిన అన్ని రకాల హక్కులపై అవగాహన కలిగి ఉండాలని ఆయన కోరారు. ఆ కార్యక్రమంలో ఎస్సై నాగరాజు, రెడ్డి చర్ల సర్పంచ్ ఉమాదేవి ,ఎంఈఓ 2 బొర్రా వెంకటరత్నం, తదితరులు భారత రాజ్యాంగం కల్పించిన హక్కుల పై ప్రజలకు అవగాహన కల్పించారు. తమ ఎస్సీ కాలనీకి వచ్చి తమకు భారత రాజ్యాంగం కల్పించిన హక్కులపై అవగాహన కల్పించిన ఎస్ఐ నాగరాజుకు సర్పంచ్ ఉమాదేవికి ,డిప్యూటీ తాసిల్దార్ వెంకటయ్యకు ,ఎంఈఓ 2 వెంకటరత్నంకు, పోసుపల్లి ఎస్సీ కాలనీ వాసులు ధన్యవాదాలు తెలిపారు.

# శ్రీశైలం మండలాన్ని మార్కాపురం డివిజన్‌లో విలీనం చేయాలి





**మార్కాపురం రూరల్ పెన్ పవర్ జూన్ 30**

నంద్యాల జిల్లాలో ఉన్న శ్రీశైలం మండలాన్ని మార్కాపురం డివిజన్‌లో విలీనం చేయాలని పాస్ స్వచ్ఛంద సేవా సమితి సభ్యులు కోరారు. సోమవారం సంస్థ సభ్యులు సబ్ కలెక్టర్ కి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చారిత్రక, భౌగోళిక, సాంస్కృతిక, వాణిజ్య పరంగా శ్రీశైలం ప్రజలకు మార్కాపురంతో బలమైన అనుబంధం ఉందని తెలిపారు. ముఖ్యంగా, శ్రీశైలం నోటిఫైడ్ ఏరియా కావడం, అక్కడి ప్రజలు మార్కాపురంలో స్థిర నివాసాలు ఏర్పరచుకోవడం, రైల్వే ద్వారా యాత్రికుల చివరి గమ్యస్థానంగా మార్కాపురం ఉండటంతో ఈ ప్రాంతానికి ప్రత్యేక ప్రాధాన్యత ఉందన్నారు. వెలుగొండ ప్రాజెక్టు హెడ్ రెగ్యులేటర్ నంద్యాల జిల్లాలో ఉండటం వల్ల భవిష్యత్‌లో జలవనరులపై వివాదాలు తలెత్తే అవకాశముందని పేర్కొన్నారు. శ్రీశైలం మండలాన్ని, హెడ్ రెగ్యులేటర్ ఉన్న కొల్లంవాగు ప్రాంతాన్ని మార్కాపురం డివిజన్‌లో విలీనం చేస్తే శాశ్వత పరిష్కారం సాధ్యమవుతుందని అన్నారు.

## కౌలు కార్డులు జారీ చేయడం వలన భూ యజమానులకు ఎలాంటి ఇబ్బందులు ఉండవు

**కొమరోలు తాసిల్దార్ భాగ్యలక్ష్మి**





**కొమరోలు పెన్ పవర్ జూన్ 30.**

కౌలు రైతులకు కౌలుకార్డులు జారీ చేయడం వల్ల భూ యజమానులకు ఎలాంటి ఇబ్బందులు ఉండవని, అందువల్ల భూ యజమానులు ఆందోళన చెందవలసిన అవసరం లేదని కొమరోలు తాసిల్దార్ భాగ్యలక్ష్మి తెలిపారు సోమవారం కొమరోలు తహల్దార్ కార్యాలయంలో కౌలు రైతులకు పంట సాగు హక్కు పత్రం జారీపై మండలంలోని రెవెన్యూ అధికారులు ,గ్రామ వ్యవసాయ, ఉద్యాన, పట్టు, పరిశ్రమ సహాయకులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు .ఆ కార్యక్రమానికి తాసిల్దార్ భాగ్యలక్ష్మి ముఖ్య అతిథిగా పాల్గొని పంట సాగు హక్కు పత్రంపై అవగాహన కల్పించారు. ఆ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, 20025- 26 సంవత్సరానికి కొమరోలు మండలానికి 1074 కౌలు కార్డులు జారీ చేయాలని ఆదేశాలు ఇవ్వడం జరిగిందని అన్నారు ,అయితే ఇప్పటివరకు 343 కార్డులు మాత్రమే జారీ చేయడం జరిగిందని అన్నారు . కౌలు కార్డుల కాల పరిమితి కేవలం 11 నెలలు మాత్రమే అని అంటూ, కౌలు రైతులకు కౌలు కార్డులు జారీ చేయడం వలన భూ యజమానులకు ఎలాంటి ఇబ్బందులు ఉండవని ,కౌలు రైతులకు కేవలం పంట మీద మాత్రమే హక్కు ఉంటుందని, భూమిపై ఎటువంటి హక్కు ఉండదని వివరించారు. దేవాదాయ భూములకు కౌలు కార్డులు ఇవ్వొచ్చని ,అసైన్మెంట్ పొలాలకు కౌలు కారులు ఇవ్వకూడదని ఆమె పేర్కొన్నారు .ఒకే కుటుంబంలోని భార్యాభర్తలకు ,,తల్లి కొడుకులకు కూడా కౌలు కార్డులు ఇవ్వరాదని ఆమె పేర్కొన్నారు .ప్రభుత్వం నిర్ణయించిన తేదీ లోపు కౌలు రైతులకు కౌలు కార్డులు ఇచ్చి వారికి ప్రభుత్వం నుంచి వచ్చే అన్ని ప్రయోజనాలు పొందే అవకాశాలు కల్పించాలని ఆమె సూచించారు. ఆ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిని రాజశ్రీ, వ్యవసాయ విస్తరణాధికారులు కే శిరీష, పి కౌసర్ ,,గ్రామ రెవెన్యూ అధికారులు , గ్రామ సర్వేయర్లు రైతు సేవా కేంద్ర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విశ్వశాంతి హైస్కూల్‌లో ఉచిత దంత వైద్య శిబిరం



**భట్టిప్రోలు,పెన్ పవర్ జూన్ 30**

మండల కేంద్రమైన భట్టిప్రోలు లోని విశ్వశాంతి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్లో సోమవారం ఉచిత దంత వైద్య శిబిరం నిర్వహించారు.సిబార్ దంత వైద్యశాల తెక్కెళ్ళపాడు గుంటూరు కు చెందిన 20 మంది నిపుణులైన దంత వైద్య బృందం ఈ శిబిరం లో పాల్గొని వైద్య పరీక్షలు నిర్వహించారు. విద్యార్థులలో దంత ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించడానికి,వారికి ప్రాథమిక దంత పరీక్షలు నిర్వహించడానికి ఉద్దేశించబడిందని పాఠశాల కరస్పాండెంట్ ఎంపీ వెంకటరావు తెలిపారు. ఈ సందర్భంగా 1600 మంది విద్యార్థులకు దంత వైద్యులచే పరీక్షలు చేయించటం జరిగిందన్నారు. దంతాల సంరక్షణ, సరైన బ్రషింగ్ పద్ధతులు,దంత క్షయాన్ని నివారించడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి విద్యార్థులకు, ఉపాధ్యాయులకు దంత వైద్యులు అవగాహన కల్పించారని అయన తెలిపారు. స్కూల్ కరెస్పాండెంట్ ఎం. పి.వెంకటరావు, ప్రధానోపాధ్యాయులు ఫణి పార్థసారథి లు మాట్లాడుతూ,"మా విద్యార్థుల ఆరోగ్యం మాకు చాలా ముఖ్యమని,ఈ దంత వైద్య శిబిరం ద్వారా, పిల్లలు తమ దంతాలను ఎలా చూసుకోవాలో తెలుసుకోవడానికి ఒక గొప్ప అవకాశం లభించిందన్నారు. డాక్టర్ టి.దేవకీ మరియు డాక్టర్.సృజన వారి బృందానికి కృతజ్ఞతలు" తెలిపారు ఈ శిబిరం విద్యార్థుల దంత ఆరోగ్యానికి ఎంతో ఉపయోగకరంగా ఉందని,భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలను మరిన్ని నిర్వహించడానికి కృషి చేస్తామని వారు తెలిపారు.

# భారత దేశంలో ప్రజలు విజ్ఞతతో వేస్తారనే ఓటు హక్కు కల్పించబడింది

**తహసీల్దార్ మహమ్మద్ హుస్సేన్**



**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, జూన్ 30 :**

విజ్ఞతతో వేస్తారనే రాజ్యాంగం మనకి ఓటు హక్కు కల్పించిందని, భారతదేశం సుసంపన్నం కావాలంటే డబ్బులు తీసుకోకుండా ఓట్లు వేయాలని తహసీల్దార్ మహమ్మద్ హుస్సేన్ విద్యార్థులకు పిలుపునిచ్చారు. మోడరన్ డిగ్రీ కళాశాలలో జరిగిన నా ఓటు–నా హక్కు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని ఆయన ప్రసంగించారు.ఓటు హక్కు సరిగ్గా వినియోగించుకోని పొరుగు దేశాల దుస్థితి గురించి వివరించారు. ఉద్యోగ అవకాశాలు రావాలంటే డబ్బులు తీసుకోకుండా ఓటు వేయాలని, అప్పుడు గెలిచిన ప్రతినిధులు కూడా నిస్వార్ధంగా అభివృద్ధికి పాటుపడే వీలు వంద శాతం ఉంటుంది అని అన్నారు. సభకు అధ్యక్షత వహించిన నవతరం పార్టీ జాతీయ అధ్యక్షులు రావు సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ఓటు హక్కు అమ్మడం వల్ల ప్రజాస్వామ్య వ్యవస్థ బలహీన పడుతుంది అన్నారు. ఓటు అమ్మితే నిజమైన ప్రజా ప్రతినిధులు ఎన్నిక అవ్వకుండా డబ్బులు ఖర్చు చేసేవారు గెలుస్తారని, అవినీతి పెరుగుతుంది అని అన్నారు. ప్రజల హక్కులు, అభివృద్ధి దెబ్బతింటుంది అన్నారు. ఓటరు స్వీయ గౌరవం కోల్పోతారని అన్నారు. డబ్బు తీసుకొని ఓటు అమ్మడం భారతీయ శిక్షాస్మృతి సెక్షన్ 171ఇ ప్రకారం నేరం అని దొరికినట్లయితే శిక్ష పడే వీలుందన్నారు. ఓటు హక్కు అమ్మడం తాత్కాలిక లాభం కలిగించినా భవిష్యత్తుకు శాశ్వత నష్టం కలిగిస్తుంది అన్నారు. మోడరన్ విద్యా సంస్థల ఛైర్మన్ చేబ్రోలు మహేష్ మాట్లాడుతూ విద్యార్థి దశలోనే ఓటు హక్కు వినియోగం పై సరైన అవగాహన కలిగి ఉండటం మంచిదన్నారు. ఓటు భవిష్యత్తులో సరియైన రీతిలో ఉపయోగించుకుంటామని విద్యార్థులతోటి ప్రమాణం చేయించారు. ఈకార్యక్రమములో కె.బ్రహ్మయ్య, కె.వెంకటేశ్వరరావు, సి హెచ్ శ్రీరాములు, గోవిందు విష్ణు, షేక్ షమ్మీ అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# వేములపల్లి రంగనాథ్ కు నివాళులు అర్పించిన విక్కుర్తి



**పెన్ పవర్ చల్లపల్లి జూన్ 30**

తెలుగుదేశం పార్టీ వీర అభిమాని వేములపల్లి రంగనాథ్ కు ప్రముఖ పారిశ్రామికవేత్త, కూటమి నాయకులు విక్కుర్తి వెంకట శ్రీనివాసరావు నివాళులు అర్పించారు. ఇటీవల రంగనాథ్ ఆకస్మికంగా మరణించారు. విషయం తెలుసుకున్న విక్కుర్తి శ్రీనివాస్ మోపిదేవి మండలంలోని పెదప్రోలు పంచాయతీలో గల శివరామపురం ( కొత్తూరు ) లోని గృహంలో సోమవారం సాయంత్రం రంగనాథ్ సోదరుడు వేములపల్లి రఘునాథ్, కుమారుడు లిఖిత్ సాయి లను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. తొలుత రంగనాథ్ చిత్రపటానికి విక్కుర్తి శ్రీనివాస్ పూలమాలలతో నివాళులు అర్పించారు. రంగనాథ్ మృతి తీరని లోటని ఈ సందర్భంగా శ్రీనివాస్ అన్నారు. కార్యక్రమంలో వేములపల్లి శ్రీహరి, కిషోర్, మిలటరీ శ్రీను, ప్రముఖ జర్నలిస్టు బాల దుర్గా రామ ప్రసాద్, హోటల్ ప్రసాద్, కస్తూరి విజయ్ కుమార్, విక్కుర్తి రాంబాబు,న్యాయవాది విక్కుర్తి రామకృష్ణ, పులిగడ్డ చంద్ర, రేపల్లె ముసలయ్య,బర్మా బుజ్జీ,బొప్పన రమణ, ఎస్ పున్నయ్య చౌదరి లతో పాటు రంగనాథ్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రజలకు మరింత దగ్గరగా పల్లెనిద్ర - జిల్లా ఎస్పీ ఆర్.గంగాధరరావు







**స్టాఫ్ రిపోర్టర్, (పెన్ పవర్) మచిలీపట్నం, జూన్, 30:**

కృష్ణా జిల్లా ఎస్పీ ఆర్. గంగాధరరావు, ఐపిఎస్ ఆదేశాల మేరకు, జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలతో సత్సంబంధాలు మెరుగుపరచేందుకు, పల్లెనిద్ర కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమం ద్వారా పోలీస్ అధికారులు ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న గ్రామాల్లో రాత్రి సమయంలోనే బస చేస్తూ, ప్రజలతో చర్చలు నిర్వహించి వారి సమస్యలు తెలుసుకుంటున్నారు. గ్రామాల అంతర్గత శాంతి భద్రతలు, ప్రజల సమస్యలు ప్రత్యక్షంగా తెలుసుకోవడం మరియు పోలీసింగ్‌ను ప్రజలకు మరింత దగ్గర చేయడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం. జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో ఈ కార్యక్రమాన్ని క్రమంగా విస్తరిస్తూ, పోలీస్ మరియు ప్రజల మధ్య పరస్పర విశ్వాసాన్ని పెంపొందించేందుకు అధికారులు కృషి చేస్తున్నారు. నేరాల నివారణ, మహిళల భద్రత, యువతకు మార్గనిర్దేశం వంటి అంశాలపై గ్రామస్థులతో చర్చలు జరిపి, వారి అభిప్రాయాలను కూడా తెలుసుకుంటున్నారు. పోలీసింగ్‌లో పారదర్శకత పెరిగి ప్రజలకు నమ్మకం కలిగేలా పల్లెనిద్రలు ఉపయోగపడతాయని, పోలీస్ వ్యవస్థ ప్రజల కోసం పని చేస్తుందన్న నమ్మకాన్ని ఈ కార్యక్రమం కలిగించనుంది" అని పోలీస్ అధికారులు తెలియజేశారు.

# ఆగస్టు 15 నుంచి మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించేందుకు కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.





**స్టాఫ్ రిపోర్టర్, (పెన్ పవర్), మచిలీపట్నం,జూన్,30**

సుపరిపాలన లో తొలి అడుగు కార్యక్రమం లో భాగంగా నెల రోజులపాటు టిడిపి శ్రేణులు అందరూ ప్రజల్లో ఉండి మన కూటమి ప్రభుత్వం చేసిన మంచిని ప్రజలకు వివరించి, వైసిపి కుట్రలను ప్రజలకు వివరిస్తూ తిప్పి కొట్టడం మన బాధ్యతగా తీసుకోవాలి... తెలుగుదేశం పార్టీ కృష్ణాజిల్లా అధ్యక్షుడు, ఆర్టీసీ రాష్ట్ర చైర్మన్, కొనకళ్ళ నారాయణరావు... కష్టపడి తెలుగుదేశం పార్టీ కోసం పనిచేసే వారిని గుర్తించి పదవులు ఇవ్వడంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్, ముందుంటారని అనడానికి నిదర్శనమే మాదివాడ వెంకట నరసింహారావుకు కృష్ణాజిల్లా పోక్సో కోర్టుకు స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా నియమించడం అని తెలుగుదేశం పార్టీ కృష్ణా జిల్లా అధ్యక్షుడు, ఆర్టీసీ రాష్ట్ర చైర్మన్,కొనకళ్ళ నారాయణరావు అన్నారు.స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ మాదివాడ వెంకట నరసింహారావు కొనకళ్ళ నారాయణరావును ఆయన నివాసం వద్ద సోమవారం మర్యాదపూర్వకంగా కలుసుకుని తనకు స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా అవకాశం కల్పించిన కృష్ణాజిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, ఆర్టీసీ రాష్ట్ర చైర్మన్ కొనకళ్ళ నారాయణరావుకు కృతజ్ఞతలు తెలియజేసి, ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి తెలుగుదేశం పార్టీ కృష్ణా జిల్లా అధ్యక్షుడు, ఆర్టీసీ చైర్మన్, కొనకళ్ళ నారాయణరావు మాట్లాడుతూ...పార్టీని నమ్ముకుని కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తను తెలుగుదేశం పార్టీ అధిష్టానం గుర్తిస్తుంది అనడానికి నిదర్శనమే మాదివాడ వెంకట నరసింహారావు కు స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా అవకాశం కల్పించడం అన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా నెల రోజులపాటు తెలుగుదేశం పార్టీ శ్రేణులు అందరూ ప్రజల్లో ఉండాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించిన విధంగా ఏడాది కాలంలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లాలని జిల్లాలోని టిడిపి శ్రేణులకు కొనకళ్ళ నారాయణరావు సూచించారు. ప్రభుత్వం చేసిన మంచి పనులను ప్రజల్లోకి తీసుకు వెళ్లడంతో పాటు, ప్రత్యర్థులు రాష్ట్రాన్ని ఇబ్బంది పెట్టేలా అమలు చేస్తున్న కుట్రలను కూడా ప్రజలకు వివరించాలి అన్నారు. దేశంలో ఏ రాష్ట్రం ఇవ్వని విధంగా 64 లక్షల మందికి పింఛన్లు ఇస్తున్నామని, మత్స్యకార భరోసా కింద 250 కోట్లు ఇచ్చామని, తల్లికి వందనం కింద 67.27 లక్షల మంది విద్యార్థులకు పథకం వర్తింప చేశామని, దీపం 2 పథకం కింద ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నామని, 16,347 ఉపాధ్యాయ పోస్టులకు నోటిఫికేషన్ కూడా ఇచ్చామని ఎక్కడ పొరపాట్లు లేకుండా పరీక్షలు నిర్వహిస్తున్నాం అన్నారు. అన్నా క్యాంటీన్లు ఏర్పాటు చేసి ఐదు రూపాయలకే పేదవాడి ఆకలి చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం తీరుస్తోంది అన్నారు. అన్నదాత సుఖీభవ పథకం డబ్బులు కూడా రైతులకు ఇస్తాం అన్నారు. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పిస్తున్నామన్నారు. అర్చకులకు 15 వేల రూపాయలు, నాయి బ్రాహ్మణులకు 15 వేల రూపాయలు, పాస్టర్లకు ఐదువేల రూపాయలు, ఇమామ్ మౌజన్లకు 5 వేలు, పదివేల రూపాయల చొప్పున గౌరవ వేతనం కూటమి ప్రభుత్వం తరపున అందిస్తున్నాం అన్నారు. అమరావతి రాజధాని, పోలవరం పనులను చంద్రబాబు పరిగెత్తిస్తున్నారు అన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ఎంతో అభివృద్ధి చేస్తున్నారు అన్నారు. అలాగే కూటమి ప్రభుత్వ సంవత్సర కాలంలో యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేలా పరిశ్రమలు రావడానికి చంద్రబాబు ఎంతో కృషి చేస్తున్నారు అన్నారు. ఇలాంటి మంచి పనులన్నీ ప్రజలకు వివరించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని. నెలరోజులపాటు జరిగే సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం విజయవంతం చేయాలని టిడిపి శ్రేణులను కొనకళ్ళ నారాయణరావు కోరారు. స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ మాదివాడ వెంకట నరసింహారావు మాట్లాడుతూ.... కృష్ణాజిల్లా పోక్సో కోర్టుకు స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా నియమించినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రులు నారా లోకేష్, కొల్లు రవీంద్ర, ఆర్టీసీ చైర్మన్, కృష్ణాజిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, కొనకళ్ళ నారాయణరావు, జిల్లాలోని కూటమి ప్రజా ప్రతినిధులు అందరికీ స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ మాదివాడ వెంకట నరసింహారావు కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలుపుతున్నాము అన్నారు. తనపై నమ్మకం ఉంచి స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా నియమించినందుకు ప్రాసిక్యూషన్ కు మంచి పేరు తేవడం కోసం కృషి చేస్తాను అని మాదివాడ వెంకట నరసింహారావు తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కృష్ణాజిల్లా ప్రచార కార్యదర్శి, పి. వి. ఫణి కుమార్, న్యాయవాది, కొనకళ్ల రాధాకృష్ణారావు, టిడిపి నాయకుడు, కే అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ మట్టి మైనింగ్ జరుగుతోందని, దీనిపై చర్యలు తీసుకోండి తోట రాజారమేష్ ఫిర్యాదు





**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, జూన్ 30**

మండలంలోని చెంఘీస్‌ఖాన్ పేట గ్రామం సమీపంలో ఉన్న అటవీ భూముల్లో అక్రమ మట్టి మైనింగ్ జరుగుతోందని, దీనిపై చర్యలు తీసుకోవాలని పార్టీ సమన్వయకర్త తోట రాజారమేష్ ఫిర్యాదు చేశారు.సోమవారం ఆయన జొన్నలగడ్డలోని జిల్లా అటవీ శాఖ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. అనంతరం పల్నాడు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జాయింట్ కలెక్టర్‌ను కలిసి అక్రమ మట్టి మైనింగ్‌పై విజిలెన్స్ విచారణ చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు షేక్ సుభాని, పఠాన్ ఖాదర్ భాషా, షేక్ మునీర్ హసన్, కూరపాటి శివశంకర్, దడదాసుల శరత్, కోట సాంబ, పాపన హనుమంతరావు, రామారావు, నాని తదితరులు పాల్గొన్నారు.

# 5 గురు ట్రాన్స్ఫార్మర్స్ దొంగల ఆరెస్టు 305 కేజీల కాపర్ రికవరి

**డిఎసిపి బి జగదీష్**



**మాచర్ల రూరల్: జూన్ 30 (పెన్ పవర్)**

67 ట్రాన్స్ ఫార్మర్స్ దొంగతనాల్లో చోరికి పాల్పడిన 5 గురిని అరెస్టు చేసి 206 పేజీల కాపర్ను రికవరి చేసినట్లు గురజాల డిఎస్పి బి జగదీష్ తెలిపారు. సోమవారం సాయంత్రం రూరల్ సర్కిల్ పోలీసు కార్యాలయంలో ఆయన ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ అదివారం మధ్యాహ్నం వెల్దుర్తి ఎస్ఐఐ సమందర్ వలి, సిబ్బందికి రాబడిన సమాచారంతో శిరిగిరిపాడు ఫారెస్టు చెక్పోస్టు వద్దకు వెళ్ళినట్లు తెలిపారు. పోలీసు వాహనాన్ని గమనించిన దొంగలు పరారు అవుతుండగా ఎస్ఐ తన సిబ్బందితో వారిని చుట్టుముట్టి మధ్యవర్తుల సమక్షంలో విచారించగా వారు వివిధ గ్రామాల్లో అర్ధరాత్రి సమయంలో పొలాల్లో ఎవరు లేని సమయంలో ట్రాన్స్ ఫార్మర్స్ పైభాగాన్ని తోలగించి వాటిలోని రాగి వైరు, కేబుల్ను దొంగిలించి పలువురు స్క్రాప్ కొనుగోలుదారులకు అమ్ముకొని జీవిస్తున్నట్లు తెలిపారు, వీరంతా ఒంగోలుకు చెందిన మొగిలి నాగరాజు, గడ్డం బయ్యన్న, ప్రతాప్ లక్ష్మీ, దారల భవాని, దేవర అంజమ్మలగా గుర్తించినట్లు తెలిపారు. వారి వద్ద నుండి రూ 50వేలు విలువ చేసే కేబుల్ వైరు, రూ 2,69,620 విలువ చేసే 308 పేజీల కాపర్ను రికవర్ చేసినట్లు తెలిపారు. వీరు మొత్తం 10 కేసుల్లో నిందితులుగా ఉన్నట్లు తెలిపారు. వీరు గతంలో కూడ ఇటువంటి దొంగతనాల్లో పాల్గొనగా వారిపై కేసులు నమోదు అయినట్లు తెలిపారు. వెల్దుర్తి పోలీసు స్టేషన్ పరిధిలో 13 ట్రాన్స్ ఫార్మర్స్, మాచర్ల టౌన్లో 1, మాచర్ల రూరల్లో 7, దుర్గిలో 17, కారంపూడిలో 4, విజయపురిసౌత్లో 15, ప్రకాశం జిల్లాకు చెందిన పుల్లలచెరువులో 7, యర్రగొండపాలెం పోలీసు స్టేషన్ పరిధిలో 3 ట్రాన్స్ ఫార్మర్లను వీరు దొంగిలించినట్లు తెలిపారు. కాపర్, కేబుల్ వైరు కొనుగోలు చేసిన రిసివర్ను కూడ కేసుల్లో పెట్టినట్లు తెలిపారు. వారు పదారిలో ఉన్నట్లు తెలిపారు. గతంలో బంగారు గొలుసుల దొంగతనాల్లో కూడ ఇరువురు రిసీవర్స్ న్లు గుర్తించినట్లు తెలిపారు. వారు కూడ పదారిలో ఉన్నట్లు తెలిపారు. దొంగతనాల్లో నిందితులను పట్టుకుని, రికవరీలో పాల్గోన్న ఎస్ఐఐ, సిబ్బందిని అభినంచి, వారికి రివార్డు అందేలా సిఫార్స్ చేస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో అర్బన్ సిఐ సి ప్రభాకరరావు, రూరల్ సీఐ సఫీజ్ బాషా, ఎస్ ఐలు సమందర్వతి, అశోక్, సిబ్బంది దేవర నాయక్, విజయ్, వెంకటనాయక్ తదితరులు పాల్గొన్నారు.

# సిఎస్ఆర్ నిధుల మంజూరుకు అంచనాలు తయారు చేయాలి -జిల్లా కలెక్టర్



**స్టాఫ్ రిపోర్టర్, (పెన్ పవర్) మచిలీపట్నం, జూన్, 30:**

జిల్లాలోని వివిధ అభివృద్ధి పనులకు సంబంధించి కార్పొరేట్ సామాజిక బాధ్యత (సిఎస్ఆర్) నిధులు మంజూరుకు అంచనాలు తయారు చేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. సోమవారం మధ్యాహ్నం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో ఆయన స్మార్ట్ ఆంధ్రా ఫౌండేషన్ ముఖ్య కార్యనిర్వహణాధికారి (సీఈవో) డాక్టర్ ఎన్ నరేష్ తో కలసి వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతో (సిఎస్ఆర్) నిధులు మంజూరుపై చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలతో పాటు ఆసుపత్రులలో మౌలిక వసతుల కల్పన, రక్షిత మంచినీటి పథకాలకు అవసరమైన మరమ్మతులు, దివ్యాంగుల కోసం వీల్ చైర్లు, వినికిడి పరికరాలు, వాకర్లు తదితర అవసరమైన ఉపకరణాలు, మున్సిపాలిటీలకు చెత్తను తరలించే ట్రాక్టర్లు, వాటర్ ట్యాంకర్లు వంటి అవసరాల కోసం ఆయా శాఖల అధికారులు



అంచనాలను రూపొందించి నివేదిక సమర్పించాలని సూచించారు. నివేదిక తయారీలో ప్రాధాన్యత పనులను దృష్టిలో ఉంచుకొని తయారు చేయాలన్నారు. ప్రస్తుతం కొన్ని శాఖలు నిధులు మంజూరు కోరుతూ పనులను ప్రతిపాదించాయని, అయితే ప్రాధాన్యత గల పనులను సూచిస్తూ సవరించిన ప్రతిపాదనలు సిద్ధం చేసి పంపాలన్నారు. గుడివాడలో తాగునీటి వసతి కల్పనకు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ హామీలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, రక్షిత మంచినీటి పథకాల మరమ్మతులకు అవసరమైన నిధుల మంజూరుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. గుడివాడ ప్రభుత్వ ఆసుపత్రిలో సీటీ స్కాన్ పరికరం కొనుగోలు, భవనాలు లేని పాఠశాలల్లో నిర్మాణాలు, మచిలీపట్నం ప్రభుత్వ ఆసుపత్రిలో ఏఆర్టి సెంటర్ భవన నిర్మాణం, పలు పీహెచ్సీలలో అవసరమైన వైద్య పరిసరాలు కోసం తక్షణమే ప్రతిపాదనలు తయారుచేసి సమర్పించాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో సిపిఓ ఎస్ భీమరాజు, డీఈఓ పీవీజే రామారావు, సమగ్ర శిక్ష ఏపీసీ కుముదిని సింగ్, నగరపాలక సంస్థ మున్సిపల్ కమిషనర్ బాపిరాజు, పశు సంవర్ధక శాఖ జిల్లా అధికారి చిన నరసింహులు, మచిలీపట్నం ప్రభుత్వాసుపత్రి డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాస్ మూర్తి, వికలాంగుల సంక్షేమ శాఖ ఏడి కామరాజు తదితరులు పాల్గొన్నారు.

# కరేడు రైతులకు అండగా ఉంటా

-నేను రైతు బిడ్డని రైతుల బాధలు నాకు తెలుసు

-ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు



**కందుకూరు పెన్ పవర్, జూన్ 30**

కరేడు రైతులకు అన్ని విధాల అండగా ఉంటానని ఎలాంటి అపోహలు పెట్టుకోవద్దని స్థానిక శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు. కరేడు ప్రాంత ప్రజలందరూ నన్ను కుటుంబ సభ్యునిగా ఆదరించారు. కరేడు రైతులు, ప్రజలు ఎవరూ ఆందోళన చెందవద్దు, అపోహలు నమ్మవద్దు అండగా ఉంటానని అన్నారు.ప్రభుత్వం సేకరిస్తున్న భూముల విషయంలో రైతు మేలే ముఖ్యం.. వారి కోసం ముందుంటా అని అన్నారు. గ్రామాలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా, రైతులు సంతృప్తి చెందే విధంగా నేను భాద్యత తీసుకుంటా అని అన్నారు. అవసరమైతే సీఎం వద్దకు రైతులను తీసుకు వెళ్తానని అన్ని విధాలుగా రైతులకు మేలు చేసే విధంగా చేస్తానని అన్నారు. కంపెనీలు వస్తే ఈ ప్రాంతంలో ఉన్న యువతకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఇప్పటికే రామాయపట్నం పోర్టు ద్వారా మన ప్రాంతంలో ఉన్న యువతకు ఉపాధి దొరుకుతుందని అన్నారు. తమ ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని రైతుల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు ఎల్లవేళలా ఆలోచిస్తుంటారని అన్నారు.

# అకాడమీ ఆఫ్ మేనేజ్మెంట్ స్టడీస్ ఆధ్వర్యంలో స్వచ్ఛ సర్వేక్షన్ సర్వే





**చంద్రశేఖరపురం, పెన్ పవర్ జూన్ 30**

చంద్రశేఖరపురం మండలంలోని కోవిలంపాడు గ్రామంలో అకాడమీ ఆఫ్ మేనేజ్మెంట్ స్టడీస్ (ఏయంఎస్) నుంచి వచ్చిన సెంట్రల్ టీం చాంద్ ఆధ్వర్యంలో సర్వే నిర్వహించారు 2020-24 సంవత్సరమునకు సంబంధించి గ్రామపంచాయతీలో నిర్వహించిన స్వచ్ఛభారత్ మిషన్ పనులు గురించి సర్వే నిర్వహించారు ఈ సందర్భంగా గ్రామంలోని గ్రామ సచివాలయ కార్యాలయం, అంగన్వాడి కేంద్రాలు, పాఠశాలలు, మసీదులు, చర్చిలు, ఆరోగ్య కేంద్రం, చెత్త సంపద కేంద్రాలలోని టాయిలెట్స్ మరియు ఆయా ప్రాంతాలలోని పరిశుభ్రత, పారిశుధ్య పరిస్థితులు, వ్యర్థాల నిర్వహణ ప్రదేశాలను పరిశీలించారు అనంతరం గ్రామంలో ఇళ్లకు వెళ్లి సర్వే నిర్వహించారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ షేక్ ఖాదర్ బీ బుజ్జి, ఒంగోలు పార్లమెంట్ తెలుగు యువత అధికార ప్రతినిధి షేక్ రజ్జాబ్ బాషా, స్వచ్ఛభారత్ కోఆర్డినేటర్ పద్మ, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ రమణయ్య, ఈవోపీఆర్డి రమణయ్య, పంచాయతీ కార్యదర్శులు పాండు రంగారావు, ఏ వి సురేష్ బాబు, వెల్ఫేర్ ఓం ప్రకాష్, డిజిటల్ అసిస్టెంట్ చిరంజీవి, వ్యవసాయ సహాయకులు హరీష్, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ రహదారిపై గుర్తుతెలియని వ్యక్తి మృతి

**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, జూన్ 30 :**

యడ్లపాడు: మండలంలోని తిమ్మాపురం గ్రామ సమీపంలోని నూతన బైపాస్ వద్ద గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. సంఘటనకు సంబంధించి ఎస్సై టి. శివరామకృష్ణ తెలిపిన వివరాల ప్రకారం బైపాస్ ప్రాంతములో వ్యక్తి మృతి చెందిన వార్త హైవే పెట్రోల్ వారి ద్వారా సమాచారం అందటంతో సంఘటన ప్రాంతాన్ని పరిశీలించామని,అయితే మాసిన బట్టలు, సరిఅయిన అహారం, నీరు లేక పోవటంతో మృతి చెంది ఉంటాడని,ఈ ప్రాంతములోనే యాచక వత్తి నిర్వహించుతూ ఉంటాడని తెల్సిందని తెలిపారు.ఇతనికి సుమారు 50 సంవత్సరాల మధ్య వయస్సులో ఉంటాడని, ఈ ప్రాంతములోనూ సంచరించుతూ ఉంటాడని తెల్సిందన్నారు.మృతి పై కేసు నమోదు చేసి దర్యాప్తు నిర్వహించుతున్నామని, పంచనామ నిర్వహించి చిలకలూరిపేట మున్సిపాలిటీకి దహన సంస్కరణ నిమిత్తం అప్పగించటం జరిగిందన్నారు.

# కందుకూరు మున్సిపాలిటీని మోడల్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతా

## 1.25 కోట్ల రోడ్డు వెడల్పు డివైడర్ పనులకు శంకుస్థాపన

## 50 లక్షలతో నిర్మించిన మున్సిపల్ పార్కును ప్రారంభించిన ఎమ్మెల్యే

























**కందుకూరు పెన్ పవర్, జూన్ 30**

కందుకూరు పట్టణాన్ని మోడల్ మున్సిపాలిటిగా తీర్చిదిద్దేందుకు అవసరమైన ప్రతి చర్యను తీసుకుంటానని శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు. పట్టణ అభివృద్ధిలో భాగంగా సోమవారం సాయంత్రం రూ.1.25 కోట్ల వ్యయంతో ఎన్టీఆర్ విగ్రహం నుంచి పామూరు రోడ్ సర్కిల్ వరకు రెండు వైపులా రహదారి విస్తరణ, సెంట్రల్ డివైడర్ నిర్మాణ పనులకు భూమిపూజ చేసి శంకుస్థాపన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కందుకూరు మున్సిపాలిటీని మోడల్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టితో, మున్సిపల్ శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ సహకారంతో పట్టణ అభివృద్ధి తన శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. పట్టణంలో ట్రాఫిక్ సమస్య ఎక్కువగా ఉందని త్వరలోనే నార్త్ బైపాస్ అందుబాటులోకి రానుందని ఎమ్మెల్యే తెలియజేశారు. పట్టణంలో జడ్పీ బాయ్స్ హై స్కూల్ గ్రౌండ్ ఎదురుగా రూ.50 లక్షల వ్యయంతో నిర్మించిన నూతన పార్కును ప్రారంభించారు. పార్కులో ఏర్పాటు చేసిన చిన్నపిల్లల ఆట పరికరాలను, వ్యాయామ పరికరాలను పరిశీలించిన ఎమ్మెల్యే షటిల్ కోర్టులో పార్టీ నేతలతో కలిసి సరదాగా షటిల్ ఆడారు. పట్టణంలో మౌలిక సదుపాయాలను మెరుగుపర్చడమే కాకుండా పచ్చదనం, ప్రజల వినోదం, ఆరోగ్య పరిరక్షణ వంటి అంశాలపై కూడా కూటమి ప్రభుత్వం ప్రభుత్వం దృష్టి సారించిందని ఆయన వివరించారు. చిన్న పిల్లల ఉల్లాసంగా ఆడుకునేందుకు, యువతకు వ్యాయామానికి, వృద్ధులకు విశ్రాంతికి ఈ పార్కు ఎంతో ఉపయోగపడుతుందని ఎమ్మెల్యే తెలియజేశారు. ముందుగా ఈ శంకుస్థాపన ప్రారంభోత్సవ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే కి కాంట్రాక్టర్లు గొంది నరసింహారావు, పొడపాటి నాగేశ్వరరావు, ఎమ్మెల్యే కి వేదపండితుల ఆశీర్వాదాలతో ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కే అనూష, మున్సిపల్ డి ఈ గణపతి పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, వలేటివారిపాలెం మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం, కందుకూరు మండల పార్టీ అధ్యక్షులు బుస్సారెడ్డి కృష్ణారెడ్డి, పట్టణ టిడిపి మాజీ అధ్యక్షులు పిడికిటి వెంకటేశ్వర్లు, పార్టీ నాయకులు నార్నే రోశయ్య, కంద్రా మాల్యాద్రి ఉప్పుటూరి శ్రీనివాసరావు, వడ్లమూడి సురేష్, గుర్రం మాల్యాద్రి, అల్లం వెంకటేశ్వర్లు, చిలకపాటి మధుబాబు, చదలవాడ కొండయ్య, షేక్ రఫీ, బెజవాడ ప్రసాద్, పొడపాటి మహేష్, కూనం నరేంద్ర, చుండూరి శ్రీను, రావూరి రామకోటయ్య, మేడ మల్లికార్జున, మధిర మధు, మంచిరాజు మురళి, గుమ్మ శివ, ముచ్చు వేణు, కాకుమాని మాల్యాద్రి, సవిడి బోయిన వెంకటకృష్ణ, ఉప్పుటూరి విష్ణు, చిరంజీవి రెడ్డి, గోచిపాతల మోషే, రాయపాటి శ్రీనివాసరావు, రెబ్బవరపు మాల్యాద్రి, బద్దిపూడి శిఖామణి, అత్తోట మధుబాబు, మహిళా నేతలు కల్లూరి శైలజ, ముచ్చు లక్ష్మీరాజ్యం, బిజెపి నాయకులు ఉన్నం భాస్కరరావు, మన్నేపల్లి వర ప్రసాద్ ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# ముక్తాపురం గ్రామపంచాయతీలో పారిశుద్ధ్యం పనులను పరిశీలించిన ఇన్చార్జి ఎంపీడీవో చెన్నారావు.

## ప్రజలకు, పారిశుధ్య కార్మికులకు సలహాలు సూచనలు ఇచ్చిన ఎంపీడీవో.



**కొమరోలు పెన్ పవర్ జూన్ 30**






కొమరోలు మండలం ముక్తాపురం గ్రామపంచాయతీలో గ్రామాలలో అమలు జరుగుతున్న పారిశుధ్య పనులను సోమవారం కొమరోలు ఇన్చార్జి ఎంపీడీవో జె సిహెచ్ చెన్నారావు పరిశీలించారు. ఆ సందర్భంగా ఆయన గ్రామంలో పర్యటించి అమలు జరుగుతున్న పారిశుద్ధ పనులను తనిఖీ చేశారు. పొడిచేత్త, తడి చెత్తను వేరు చేసి చెత్త బండిలలో మాత్రమే వేయాలని ,ఎట్టి పరిస్థితుల్లో కూడా రోడ్లపై ,మురికాలువలలో, బహిరంగ ప్రదేశాలలో చెత్తాచెదారాన్ని వేయవద్దని ఆయన ప్రజలకు వివరించారు. గ్రామాలలో పారిశుద్ధ్యం నెలకొల్పి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలనే ఉద్దేశంతో ప్రభుత్వం పారిశుధ్య కార్మికులను నియమించిందని ఆయన చెప్పారు. అదే సందర్భంగా పారిశుధ్య కార్మికులకు కూడా పలు సూచనలు సలహాలు ఇచ్చారు. ప్రతిరోజు ఉదయం గ్రామాలలో చెత్త సేకరణ చేయాలని, సేకరించిన చెత్తను రోడ్ల అంచుల్లో ,గ్రామాల వెలుపల పొలాల్లో,మైదానాలలో వేయవద్దని, గ్రామాల వెలుపల నిర్మించిన డంపింగ్ యార్డ్ లలో మాత్రమే చెత్తను వేసి సదరు చెత్తను తడి చెత్త పొడి చెత్తగా విభజించి నిలువ ఉంచాలన్నారు. సేకరించిన చెత్తను కంపోస్టు ఎరువుగా మార్చేందుకు చర్యలు తీసుకోవాలని ఆయన వారిని కోరారు. అనంతరం ఎంపీడీవో చెన్నారావు ముక్తాపురం గ్రామం వెలుపల నిర్మించిన డంపింగ్ యార్డ్ ను సందర్శించి పరిశీలించారు. ఆ కార్యక్రమంలో ముక్తాపురం గ్రామపంచాయతీ కార్యదర్శి రవీంద్రారెడ్డి, పారిశుధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com

## జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రజలకు చట్ట పరిధిలో తగిన పరిష్కారం చూపిస్తాం- ఎస్పీ సతీష్ కుమార్

**పెన్ పవర్, గుంటూరు, జూన్. 30**

ముఖ్యంగా మహిళలు, వృద్ధుల ఫిర్యాదుల పట్ల దృష్టి సారించి ఫిర్యాదుదారులకు చట్ట పరిధిలో తగిన న్యాయం అందించాలని పోలీస్ అధికారులకు ఎస్పీ ఆదేశించారు. జిల్లా నలమూలల నుండీ విచ్చేసిన ప్రజలతో ఎస్పీ మరియు ఇతర పోలీస్ అధికారులు ముఖాముఖిగా మాట్లాడి వారి సమస్యలపై అక్కడికక్కడే సంబంధిత పోలీసు అధికారులకు ఫోన్ చేసి సదరు ఫిర్యాదులపై చట్టపరంగా చర్యలు తీసుకునేలా ఆదేశాలు జారీ చేశారు.



పోలీస్ సిబ్బంది పి జి ఆర్ ఎస్ కి వచ్చిన ఫిర్యాదుదారులకు వారి ఫిర్యాదులను రాయడంలో సహకరించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ తో పాటు అదనపు ఎస్పీ(అడ్మిన్) జీవి రమణమూర్తి , మహిళా పోలీస్ స్టేషన్ డిఎస్పీ శ్రీనివాసరెడ్డి , సి సి ఎస్ శివాజీ ,ట్రాఫిక్ డిఎస్పీ రమేష్ , పి జి ఆర్ ఎస్ సీఐ బిలాలుద్దీన్ , ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

పెన్ పవర్
గుంటూరు । బాపట్ల । పల్నాడు

# పొగాకు చివరి ఆకు వరకు ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది

**- విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్**

**దేశంలో తొలిసారిగా రాష్ట్ర ప్రభుత్వం పొగాకు కొనుగోళ్లు**

**సీఎం చంద్రబాబు రైతుల పక్షపాతి**

**మామిడి, వరి, కొబ్బరి , మిర్చి రైతులకు కూటమి బాసట**

**బాపట్ల జిల్లాలో మరో మూడు పొగాకు కొనుగోలు కేంద్రాలు ప్రారంభం**

**పెన్ పవర్,జూన్ 30, అద్దంకి**

రైతుల వద్ద నుంచి పొగాకు చివరి ఆకు వరకు ప్రభుత్వం ద్వారా కొనుగోలు చేస్తామని రాష్ట్ర విద్యుత్తు శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ స్పష్టం చేశారు. నియోజకవర్గంలోని జె.పంగులూరు మండలం, జిల్లాలోని పర్చూరు, ఇంకొల్లు మండలాలలో సోమవారం జిల్లా ఇంచార్జ్ మంత్రి కొలుసు పార్థసారథి, స్థానిక ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావుతో కలిసి మంత్రి గొట్టిపాటి రవి కుమార్ మూడు పొగాకు కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి రైతులు తీసుకు వచ్చిన పొగాకు బేళ్లను ఆయన పరిశీలించారు. అనంతరం మంత్రి గొట్టిపాటి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రైతుల పక్షపాతి అని తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వ అరాచకాలతో రాష్ట్రం ఆర్థికంగా కుదేలైనా రైతును అన్ని విధాలా ఆదుకున్నారని కొనియాడారు. గత ప్రభుత్వం వరి రైతులకు పెట్టిన 1700 కోట్ల బకాయిలను కూడా కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత సీఎం చంద్రబాబు నాయుడు రైతులకు చెల్లించారని మంత్రి గుర్తు చేశారు. పొగాకు రైతులకు అండగా ఉండేందుకు కూటమి ప్రభుత్వం ముందుకు వచ్చి దేశ చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా బ్లాక్ బెర్లీ పొగాకును రాష్ట్ర







ప్రభుత్వమే కొనుగోలు చేస్తోందని అన్నారు. పొగాకు కొనుగోళ్లకు సంబంధించి ఇప్పటికే 270 కోట్ల రూపాయలను విడుదల చేసినట్లు ఆయన వెల్లడించారు. బ్లాక్ బర్లీ పొగాకును మూడు గ్రేడ్ లుగా విభజించి, ఏ-గ్రేడ్ రకం పొగాకు క్వింటాకు 12,000 రూపాయల ధర నిర్ణయించిందన్నారు. బి-గ్రేడ్ రకం పొగాకు 9,000 రూపాయలు, సి-గ్రేడ్ రకం క్వింటా పొగాకు 6,000 రూపాయలు ధరను ప్రభుత్వం ప్రకటించిందన్నారు. ప్రతిరోజు ఒక కొనుగోలు కేంద్రంలో 20 మంది రైతులు నుంచి బ్లాక్ బర్లీ పొగాకు కొనుగోలు చేయడానికి సన్నాహాలు చేసిందన్నారు. మార్క్ ఫెడ్ నిబంధనలను అనుసరించాలని ఆయన సూచించారు. పొగాకును ఏ,బీ,సీ గ్రేడ్లుగా విభజించి బేళ్లుగా ప్యాకింగ్ చేసేప్పుడు నాణ్యత విషయంలో రైతులు జాగ్రత్తగా ఉండాలని మంత్రి గొట్టిపాటి హితవు పలికారు. పొగాకు రైతులకు అండగా ఉండేందుకు అవసరం అయితే మరిన్ని పొగాకు కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బంది లేకుండా సంబంధిత అధికారులు సహకరిస్తారని స్పష్టం చేశారు. మామిడి, కో కో , వరి పంటల అధిక దిగుబడులు సమయంలో రైతులు నష్ట పోకుండా రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాల చర్యలు చేపట్టి అన్నదాతలకు అదనపు ధర చెల్లించిందని మంత్రి గొట్టిపాటి తెలిపారు. సీఎం చంద్రబాబు నాయుడు స్వయంగా కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి మిర్చి రైతులకు మద్ధతు ధర కల్పించారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. రైతులకు ఎటువంటి నష్టం, కష్టం రాకుండా రైతుల పక్షపాతి అయిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందన్నారు. అదే విధంగా వచ్చే వ్యవసాయ సీజన్ లో పంటలు వేసేప్పుడు రైతులు కూడా వ్యవసాయ అధికారుల సలహాలను స్వీకరించాలని మంత్రి గొట్టిపాటి సూచించారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంకట మురళి, స్థానిక కూటమి నాయకులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## డయల్ యువర్ కమిషనర్ ద్వారా ప్రజల నుండి 16 ఫిర్యాదులు అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు





**పెన్ పవర్, గుంటూరు, జూన్. 30**

గుంటూరు నగరంలో స్థానిక సమస్యల పరిష్కారం కోసం నగరపాలక సంస్థలో చేపట్టే డయల్ యువర్ కమిషనర్, పిజిఆర్ఎస్ లో ప్రజలు ఇస్తున్న అర్జీల్లోని ఫిర్యాదులకు సంబంధించి, సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకుంటామని గుంటూరు నగర అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు అన్నారు. సోమవారం కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదేశాల మేరకు కమిషనర్ చాంబర్ లో డయల్ యువర్ కమిషనర్, నగరపాలక సంస్థ బర్త్ అండ్ డెత్ విభాగం వద్ద పిజిఆర్ఎస్ ని అదనపు కమిషనర్ నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కమిషనర్ తొలుత డయల్ యువర్ కమిషనర్ ద్వారా ప్రజల నుండి 16 ఫిర్యాదులు అందుకొని, మాట్లాడుతూ డయల్ యువర్ కమిషనర్ కి అందిన అర్జీల పరిష్కారానికి విభాగాధిపతులే క్షేత్ర స్థాయి పరిశీలనకు వెళ్లాలన్నారు. అర్జీల పరిష్కార పురోగతిపై కమిషనర్ చాంబర్ కు ఎప్పటికప్పుడు నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. అనంతరం నగరపాలక సంస్థ బర్త్ అండ్ డెత్ విభాగం వద్ద పిజిఆర్ఎస్ ద్వారా 24 ఫిర్యాదులు అందుకొని మాట్లాడుతూ పట్టణ ప్రణాళిక విభాగం 16, ఇంజినీరింగ్ విభాగం 4, రెవెన్యూ విభాగం 4, ప్రజారోగ్య విభాగానికి సంబందించి 3 ఫిర్యాదు అందాయన్నారు. పిజిఆర్ఎస్ లో ప్రజల నుండి అందిన అర్జీలను విభాగాల వారిగా విభజించి, సంబంధిత విభాగాదిపతులకి పంపి సమస్యల సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్లు డి.శ్రీనివాసరావు, సిహెచ్.శ్రీనివాస్, బి.శ్రీనివాసరావు, సిటి ప్లానర్ రాంబాబు, సిఎంఓహెచ్ డాక్టర్ అమృతం, ఈఈలు సుందర్రామిరెడ్డి, కోటేశ్వరరావు, మేనేజర్ బాలాజీ బాష, విభాగాల సూపరింటెండెంట్లు, ఎస్ఎస్ లు తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ కేసులో మూడో నిందితుడు కారసాని శివ ప్రసాద్ రెడ్డి అరెస్ట్



**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, జూన్ 30 :**

గుంటూరు, గత శుక్రవారం (జూన్ 28న) బెంగుళూరు నుండి గుంటూరుకు అక్రమంగా డ్రగ్స్ రవాణా చేస్తున్న కేసులో మూడో నిందితుడైన కారసాని శివ ప్రసాద్ రెడ్డి అలియాస్ ప్రసాద్ రెడ్డిని చిలకలూరిపేట రూరల్ సి.ఐ. బి. సుబ్బానాయుడు అరెస్ట్ చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం చిలకలూరిపేట మండలం, బొప్పూడి జంక్షన్ వద్ద పక్కా సమాచారంతో నిఘా వేసిన చిలకలూరిపేట రూరల్ పోలీసులు, బెంగుళూరు నుండి వస్తున్న కారసాని శివ ప్రసాద్ రెడ్డిని అదుపులోకి తీసుకున్నారు. ప్రసాద్ రెడ్డి వయస్సు 40 సంవత్సరాలు. గుంటూరులోని కొరిటపాడు, రెడ్ల బజార్ ప్రాంతంలో నివాసం ఉంటున్నాడు. అరెస్ట్ అనంతరం, నిందితుడిని చిలకలూరిపేట రూరల్ సి.ఐ. శ్రీ బి. సుబ్బానాయుడు విచారించారు. విచారణ అనంతరం, కారసాని శివ ప్రసాద్ రెడ్డిని రిమాండ్‌కు పంపినట్లు పోలీసులు తెలిపారు. ఈ కేసులో మరింత లోతుగా దర్యాప్తు జరుగుతుందని, మిగిలిన నిందితుల కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని సి.ఐ. సుబ్బానాయుడు తెలిపారు.

## పేట పురపాలక సంఘం 1వ డివిజన్ పరిధిలో పదవీ విరమణ చేసిన పారిశుధ్య కార్మికులు

**వారికి ఘనంగా సత్కరించిన మున్సిపల్ కమిషనర్ పీ. శ్రీ హరిబాబు.**

**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, జూన్ 30 :**

స్థానిక పురపాలక సంఘం 1వ డివిజన్ పరిధిలో పారిశుధ్య కార్మికులుగా పని చేస్తూ పదవీ విరమణ చేసిన పారిశుధ్య కార్మికులు, ఏ.నరసమ్మ, ఏకశిరి వరలక్ష్మీలకు ఒకటవ డివిజన్ శానిటరీ ఇనస్పెక్టర్ రమణ రావు ఆధ్వర్యంలో వీడ్కోలు సభను ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ పీ. శ్రీ హరిబాబు ముఖ్య అతిథిగా హాజరై పదవి విరమణ చేసిన వారిని ఘనంగా సత్కరించి పీఎఫ్ చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్2 శానిటరీ ఇనస్పెక్టర్ సునీత శానిటేషన్ మేస్త్రీలు సెక్రటరీ లు,సిబ్బంది తో పాటు,ఎఐటియుసి. సిపిఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## గుంటూరు జిల్లాలో సభలు, ర్యాలీలు, ఊరేగింపులు, చేయాలనుకునే వాళ్ళు పోలీస్ అనుమతి తీసుకోవాలి- ఎస్పీ సతీష్ కుమార్.

**పెన్ పవర్, గుంటూరు, జూన్. 30.**

శాంతి భద్రతలు పరిరక్షణలో బాగంగా గుంటూరు జిల్లాలో సభలు, సమావేశాలు, ర్యాలీలు, ఊరేగింపులు, నిరసనలు, బంద్ లు నిర్వహించాలనుకునే రాజకీయ పార్టీలు వారు, మత సంస్థలు, కుల సంఘాలు, ప్రజా సంఘాలు, విద్యార్థి సంఘాలు, ఉద్యోగ సంఘాలు, మరే ఇతర సంఘాల వారు ఒక వారం రోజుల ముందుగా ఆ ప్రాంత పరిధిలో పోలీస్ స్టేషన్ అధికారి వద్ద పోలీస్ వారు నిర్దేశించిన అనుమతులను తప్పనిసరిగా తీసుకోవలసి ఉంటుంది. అనుమతుల కొరకు పోలీసు వారి మార్గదర్శకాలు. సభలు, సమావేశాలు నిర్వహించాలనుకొనే వారు వారి పూర్తి వివరాలను (పేరు, చిరునామా, ఆధార్ కార్డు, ఫోన్ నెంబర్ మొదలగునవి) పోలీస్ వారికి అందించాలి. కార్యక్రమం యొక్క తేదీ, సమయం, ప్రదేశం, ప్రదేశం యొక్క యజమాని అనుమతి పత్రం, ప్రదేశం వద్ద తీసుకునే భద్రత ఏర్పాట్లు, కార్యక్రమానికి వచ్చే మార్గాల వివరాలు. కార్యక్రమానికి హాజరయ్యే ప్రముఖుల వివరాలు, వారు వచ్చే మార్గం, వారి వెంట వచ్చే వాహనాల వివరాలు.



కార్యక్రమానికి హాజరయ్యే ప్రజల సంఖ్య, వారికి ఏవైనా భోజన సదుపాయాలు ఏర్పాటు చేస్తే వాటి వివరాలు. కార్యక్రమానికి ఏవైనా మైకులు, డీజే బాక్సులు వంటివి పెడుతుంటే వాటి వివరాలు. కార్యక్రమంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగే విధంగా రెచ్చగొట్టే వ్యాఖ్యలను, ఉపన్యాసాలను, హింసాత్మక పోస్టర్లను ప్రదర్శించడం వంటివి చేయరని వ్రాతపూర్వక హామీ. గుంటూరు జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో 30 పోలీస్ యాక్ట్ ఎల్లప్పుడూ అమలులో ఉంటుందని, నిర్వహించే కార్యక్రమం శాంతి భద్రతలకు విఘాతం కలిగించే విధంగా ఉంటే ఏ సమయంలోనైనా కార్యక్రమాన్ని చట్టపరంగా రద్దు పరచే అధికారం పోలీస్ వారికి ఉంటుంది కావున దానికి అంగీకారం తెలిపే పత్రం. పైన పేర్కొన్న మార్గదర్శకాలకు అనుగుణంగా కార్యక్రమాలు నిర్వహించే వారు వివరాలు సమర్పించి, అనుమతులు పొందవలసి ఉంటుంది లేనియెడల పోలీస్ వారు అట్టి కార్యక్రమాలను రద్దు పరచడం జరుగుతుంది.కావున ఈ విషయాన్ని గుంటూరు జిల్లా ప్రజలు దృష్టిలో పెట్టుకుని పోలీస్ వారికి సహకరించాలని కోరుతున్నాం.

## రోటరీ క్లబ్ వారి ఆధ్వర్యంలో 10 ఫ్యాన్లు పంపిణీ



**మాచర్ల జూన్ 30 (పెన్ పవర్)**

రోటరీ క్లబ్ ఆఫ్ మాచర్ల వారి ఆధ్వర్యంలో ఏడవ మైలు నందు గల బాలికల రెసిడెన్షియల్ ఆశ్రమ పాఠశాల యందు జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో పాఠశాలకు అవసరమైన మౌలిక వసతుల ఏర్పాటులో భాగంగా, సుమారు 20వేల రూపాయల విలువైన 10 ఫ్యాన్లను రోటరీ అధ్యక్షురాలు కొండవీటి కృష్ణకుమారి, సెక్రటరీ నిమ్మగడ్డ సురేఖ, ట్రెజరర్ అన్నపురెడ్డి లక్ష్మి గారి ఆధ్వర్యంలో, రోటరీ క్లబ్ సభ్యులు, లవ్ అండ్ లాఫ్ సాటిలైట్ క్లబ్ వారి సహకారంతో ప్రిన్సిపల్ దుర్గాభవాని గారికి అందించడం జరిగింది. విద్యార్థులు పుస్తకంలోని జ్ఞానంతో పాటుగా, స్వతంత్ర ఆలోచనతో అధ్యయనం చేస్తూ, ఉన్నతమైన విద్యాభ్యాసాన్ని పొందాలని డిప్యూటీ గవర్నర్ కొండవీటి రామకోటయ్య గారు అభిలాషించారు. పాఠశాలకు అవసరమైన మౌళిక వసతులు కల్పించడంలో రోటరీ క్లబ్ వారి పాత్రను ప్రిన్సిపల్ దుర్గా భవాని గారు ప్రశంసించారు. పాఠశాల అవసరాల కొరకు మరింతగా సహకరించవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం కన్వీనర్ పఠాన్ నాగూర్ వలి, జె. వి.కే.ఎస్. ప్రసాద్, కూరపాటి శ్రీనివాసరాజు, తుమ్మల సత్యప్రసాద్, ఆలేటి కోటేశ్వరరావు, నిమ్మగడ్డ రమేష్, రవికుమార్, క్లబ్ సభ్యులు, ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఈ-సెట్ కౌన్సెలింగ్ పై మాజీ సీఎం జగన్ ఎక్స్ ట్వీట్ హాస్యాస్పదం-మొవ్వ శరత్ చంద్ర



**పెన్ పవర్ బ్యూరో బాపట్ల జూన్ 30:**

వై.సి.పి ఎమ్మెల్యే వై.ఎస్.జగన్ రెడ్డి పబ్జీ గేమ్ ఆడటం వల్ల చిప్ పోయింది అని ఈసెట్ కౌన్సెలింగ్ ఎప్పుడు జరుగుతుందో తెలియకుండా జాప్యం జరిగిందంటూ చేసిన వ్యాఖ్యలు జగన్ అవివేకానికి నిదర్శనం.జగన్ హయంలో ఈ సెట్ కౌన్సిలింగ్ 2022లో సెప్టెంబరులో, 2023లో జులై ఆఖరుకు కౌన్సెలింగ్ పూర్తి చేశారు.ఎన్డీయే కూటమి ప్రభుత్వం జూలై మూడో వారంలోపు ఈ సెట్ కౌన్సిలింగ్ నిర్వహిస్తుంది. రాష్ట్ర మంత్రి నారా లోకేష్ కి విద్యార్థుల భవిష్యత్తే ముఖ్యం. విద్యాశాఖ మంత్రిగా నారా లోకేష్ బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి విద్యా వ్యవస్థలో వినూత్న మార్పులకు శ్రీకారం చుట్టారు. మంత్రి నారా లోకేష్ నిబద్ధతకు నిదర్శనం ప్రభుత్వ పాఠశాల గేట్లకు నో అడ్మిషన్లు బోర్డులు కనిపించటం.మంత్రి నారా లోకేష్ విద్యావ్యవస్థలో తీసుకున్న మార్పుల వల్ల విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకం పెరిగింది.రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో మెగా పేరెంట్- టీచర్ మీట్ నిర్వహించిన విజయవంతం చేసిన ఘనత మంత్రి నారా లోకేష్ గారి సొంతం.ఈసెట్, ఎమ్.సెట్ పరీక్షలన్నీ సమయానికే జరుగుతున్నాయి... ఆ విషయం ఎమ్మెల్యే జగన్ గ్రహించుకోవాలి, ఈ సెట్ కౌన్సిలింగ్ కి ఏ విద్యార్థులు హాజరవుతారనేది అసలు జగన్ కి తెలుసా! అని ప్రశ్నించారు? జగన్ కి తెలిసింది ఒక్కటే ఎన్డీయే కూటమి ప్రభుత్వంపై బురద చల్లడం మాత్రమే,శవరాజకీయాలు చేయటంలో టాపరైన జగన్, విద్యావ్యవస్థపై అవగాహన శూన్యం రాష్ట్ర వ్యాప్తంగా జూనియర్ ఇంటర్ కళాశాల్లో మధ్యాహ్న భోజన పథకం నిలిపివేసిన దుర్మార్గుడు జగన్,475 జూనియర్ కాలేజీలో సన్నబియ్యంతో విద్యార్థులకు అన్నం పెడుతున్న ప్రభుత్వం ఎన్డీయే కూటమి ప్రభుత్వం. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చూసి జగన్ ఓర్వలేక ఇలాంటి ఆరోపణలు చేయడం తగదని అన్నారు.ఈ కార్యక్రమంలో టి.యన్.యస్.యఫ్ ప్రధాన కార్యదర్శి యనుముల రాంబాబు ,సెక్రటరీ పరిశ గోపి,ఆలపాటి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# మీకోసం కార్యక్రమం ద్వారా వచ్చిన సమస్యలను స్వయంగా విని, చట్టపరిధిలో వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నాం - ఎస్పీ ఆర్. గంగాధర రావు







**స్టాఫ్ రిపోర్టర్, (పెన్ పవర్) మచిలీపట్నం, జూన్, 30:**
కృష్ణా జిల్లా ఎస్పీ ఆర్. గంగాధర రావు, ఐపీఎస్ ఆధ్వర్యంలో కృష్ణా జిల్లాలో "మీ కోసం" కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడుతుంది. ఈరోజు ఈ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుండి వివిధ సమస్యలతో 38 మంది హాజరయ్యారు. ప్రతి ఒక్కరి సమస్యను ఎస్ టి స్వయంగా విని, చట్టపరిధిలో వాటి పరిష్కారం చూపిస్తామని హామీ ఇచ్చారు. జిల్లా ప్రజల సమస్యలను పరిగణనలోకి తీసుకుంటూ, ఆ ఫిర్యాదులను సంబంధిత పోలీస్ అధికారులకు బదిలీ చేసి, వాటిపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి సత్వర న్యాయం అందించేలా విధంగా ఆదేశాలు జారీ చేశారు. ఎటువంటి అలసత్వం లేకుండా ప్రజల సమస్యలను పరిష్కరించడం పోలీస్ శాఖ లో పని చేస్తున్న మన అందరి బాధ్యత అని ఎస్పీ పోలీసు అధికారులకు తెలిపారు. ప్రజల నుంచి అందిన ఫిర్యాదుల విషయంలో బాధ్యతతో వ్యవహరించి, వారి విశ్వాసాన్ని నిలబెట్టడానికి ప్రతి పోలీసు అధికారి కృషి చేయాలని ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజలతో నేరుగా సంప్రదించి, వారి సమస్యలను అర్థం చేసుకోవడంతో పాటు, సమస్యల తీవ్రతను అంచనా వేసి తక్షణ పరిష్కారం చూపేలా ముందడుగు వేస్తున్నారు. జిల్లా ఎస్పీ గారు, "మీ కోసం" కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యలు విన్నా, వారి భద్రత, సంక్షేమం పోలీస్ శాఖకు ఎంతో ముఖ్యం అని చెప్పడమే కాకుండా, ప్రజలందరికీ కృష్ణా జిల్లా పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అందుబాటులో ఉందని భరోసా కల్పించారు.

## జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రజలకు చట్ట పరిధిలో తగిన పరిష్కారం చూపిస్తాం. ఎస్పీ సతీష్ కుమార్.





**పెన్ పవర్, గుంటూరు, జూన్. 30.**
ముఖ్యంగా మహిళలు, వృద్ధుల ఫిర్యాదుల పట్ల దృష్టి సారించి ఫిర్యాదుదారులకు చట్ట పరిధిలో తగిన న్యాయం అందించాలని పోలీస్ అధికారులకు ఎస్పీ ఆదేశించారు. జిల్లా నలమూలల నుండీ విచ్చేసిన ప్రజలతో ఎస్పీ మరియు ఇతర పోలీస్ అధికారులు ముఖాముఖిగా మాట్లాడి వారి సమస్యలపై అక్కడికక్కడే సంబంధిత పోలీసు అధికారులకు ఫోన్ చేసి సదరు ఫిర్యాదులపై చట్టపరంగా చర్యలు తీసుకునేలా ఆదేశాలు జారీ చేశారు. పోలీస్ సిబ్బంది పి జి ఆర్ ఎస్ కి వచ్చిన ఫిర్యాదుదారులకు వారి ఫిర్యాదులను రాయడంలో సహకరించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ తో పాటు అదనపు ఎస్పీ(అడ్మిన్) జీవి రమణమూర్తి , మహిళా పోలీస్ స్టేషన్ డిఎస్పీ శ్రీనివాసరెడ్డి , సి సి ఎస్ శివాజీ ,ట్రాఫిక్ డిఎస్పీ రమేష్ , పి జి ఆర్ ఎస్ సీఐ బిలాలుద్దీన్ , ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులకు తాడేపల్లి మహాలక్ష్మి పురస్కారం



**భట్టిప్రోలు,పెన్ పవర్ జూన్ 30**
గత విద్యా సంవత్సరం (2024-25)లో పదవతరగతిలో ఉత్తమ ఫలితాలు (500 పైన)సాధించిన విద్యార్థులకు అమెరికా పౌరు లైన తాడేపల్లి సుబ్రహ్మణ్య శర్మమాతృ మూర్తి పేరు మీద తాడేపల్లి మహాలక్ష్మి పురస్కారాలను సోమవారం మండలంలోని సురేపల్లి వి పి ఆండ్ జి యస్ యం ఉన్నతపాఠశాల విద్యార్థులకు పాలక వర్గ అధ్యక్షులు చేతుల మీదుగా అందించటంజరిగిందని ప్రధానోపాధ్యాయులుకూచిభోట్ల శ్రీ నివాసశర్మ తెలిపారు. ఈ సందర్భమ్ గా అయన మాట్లాడుతూ శనగపల్లి నవ్య(568) రూ 20వేలు, పెనుమాల ఆదర్శ్ బాబు(566)రూ 20 వేలు, బొర్రా గీతికాశ్రీ(555)రూ 20 వేలు, మురాల హర్ష మణికంఠ(540)రూ 10వేలు, ఆరేవల్లి బాలవెంకట శ్రీనివాస్(533)రూ 10 వేలు, గుంటి జయశ్రీ(526). రూ 10 వేలు, జంపాని నితీష(522)రూ 10 వేలు, పాఠశాల పాలకవర్గ అధ్యక్షులు శ్రీ వేపూరి చలమయ్య గారి చేతుల మీదుగా ఈ పురస్కారం అందించటం జరిగిందనితెలిపారు. కార్యదర్శి రావు వెంకట కృష్ణారావు, ప్రధానోపాధ్యాయులు కూచిభొట్ల శ్రీనివాసశర్మ ఈ కార్యక్రమం లో పాఠశాల పూర్వ విద్యార్థులు దీవి దుర్గా భవాని, జంగం అరుణారాణి, బొర్రా రాజేశ్వరి, జంపాని నాగకుమారి పాఠశాల ఉపాధ్యాయులు,ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి అయినా వెంటనే జగన్మోహన్ రెడ్డి ప్రజల సొమ్మును దుర్మార్గంగా దోచుకున్నాడు

## టిడిపి పార్టీ జిల్లా బీసీ అధికార ప్రతినిధి రాచకొండ లక్ష్మయ్య ...

**పెన్ పవర్, గుంటూరు, జూన్. 30.**
ఆంధ్రప్రదేశ్ ప్రజలను ఉద్యోగస్తులను వ్యాపారస్తులను బడుగు బలహీన వర్గాలను పేద ప్రజలను కార్మికులను అందర్నీ మోసం చేసి దోచుకొని దాచుకొని ఆ రోజుపేరుకి జీతం రూపాయి.జీవోలతో జనాల సొమ్ము తో జల్సాలు. మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి విలాసాలు విన్యాసాలు మాములువి కాదు.నువ్వు మామూలు వాడివి కాదురా బాబు. జీఓ నెంబర్ : 160 లోటస్ పాండ్ లో ఉన్న అప్పటి ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి ఇంటికి సిసి కెమెరాల ఖర్చు : రూ.12.50 లక్షలు లోటస్ పాండ్ లో బాత్ రూమ్ కోసం : రూ.12 లక్షలు,జీఓ నెంబర్ : 279 తాడేపల్లి ప్యాలెస్ చుట్టూ "వ్యూ కట్టర్ కోసం రూ:3.25 కోట్లు .జీవో నెంబర్ : 139 తాడేపల్లి ప్యాలెస్ లో 24 గంటలు ఒక ఎలక్ట్రీషియన్ అందుబాటులో ఉండటానికి : రూ.8.50 లక్షలు (మన ఇంట్లో పనికి అయితే, మహా అయితే, రోజుకి వెయ్యి తీసుకుంటు న్నారు. ఇక్కడ లక్షలు ఇచ్చేసారు)జీవో నెంబర్ : 146,తాడేపల్లి ప్యాలెస్ లో ట్రాన్స్ ఫార్మర్ కోసం : రూ.97 లక్షలు తాడేపల్లి ప్యాలెస్ లో సిసిటీవీ, సోలార్ ఫెన్సింగ్ కోసం రూ.1.25 కోట్లు. తాడేపల్లి ప్యాలెస్ లో ఏసి పెట్టటానికి రూ.80 లక్షలు డీజీ సెట్ కోసం : రూ.39 లక్షలు,తాడేపల్లి ప్యాలెస్ లో లైట్ లు పెట్టటానికి : రూ.11.50 లక్షలు,ఏపీ సెక్రటేరియట్ లో ఉన్న ఇన్వర్టర్ పీక్కుని వచ్చి, తాడేపల్లి ప్యాలెస్ లో బిగించటానికి : రూ.11 లక్షలు,జీవో నెంబర్ : 132 జగన్ ఇంటికి వెళ్ళే రోడ్డు వేయటానికి, 1 కిమీ రోడ్డుకి, : రూ.5 కోట్లు జీవో నెంబర్ : 308 జగన్ ఇంట్లో కుర్చీలు, టేబుల్స్ కొనటానికి రూ.39 లక్షలు,జీవో నెంబర్ : 133. జగన్మోహన్ రెడ్డి తాడేపల్లి ప్యాలెస్ నుంచి హెలిప్యాడ్ దాకా వెళ్ళటానికి, రోడ్డుకి ఫెన్సింగ్ వేయటానికి రూ.40 లక్షలు తాడేపల్లి ప్యాలెస్ లో శాశ్వత ఐరన్ ఫ్రేమ్స్ తో గ్రిల్స్ పెట్టటానికి : రూ.75 లక్షలు,తాడేపల్లి ప్యాలెస్ లో దొడ్లు కట్టటానికి : రూ.43.50 లక్షలు జగన్మోహన్ రెడ్డి ఇంటి చుట్టూ సెక్యూరిటీ పోస్ట్స్ , గేట్స్ శాస్వతంగా పెట్టటానికి రూ.31 లక్షలు,జీవో నెంబర్ : 329 తాడేపల్లి ప్యాలెస్ లో కూలర్ లు పెట్టటానికి రూ.22.50 లక్షలు,జీవో నెంబర్ : 330. తాడేపల్లి ప్యాలెస్ లో కిటికీలు పెట్టటానికి రూ.73 లక్షలు,జీవో నెంబర్ : 329. జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారానికి ఎలెక్ట్రికల్ లైటింగ్ పెట్టటం కోసం : రూ.22 లక్షలు. జీవో నెంబర్ : 1737 అప్పటి ముఖ్యమంత్రి. జగన్మోహన్ రెడ్డి వ్యక్తిగత పర్యటన కోసం,



ఫ్యామిలీతో కలిసి ఎంజాయ్ చేయటానికి, జెరుసలాం వెళ్ళినందుకు : రూ.22.52 లక్షలు. జీవో నెంబర్ : 254. జగన్మోహన్ రెడ్డి తాడేపల్లి ప్యాలెస్ లో తాత్కాలిక పనులు కోసం ఖర్చు : రూ.22.50 లక్షలు. జీవో నెంబర్ : 1609. జగన్మోహన్ రెడ్డి ఫ్రెండ్ శ్రీకాంత్ రెడ్డి ఉండటానికి, బెజవాడలో ఒక అపార్ట్ మెంట్ ఫ్లాట్ అద్దె కోసం, లక్ష రూపాయలు. మళ్ళీ 5 వేలు ఖర్చుల కోసం కూడా జీవో నెంబర్ : 1742. బూడి ముత్యాల నాయుడు ఉండటానికి, బెజవాడలో ఒక అపార్ట్ మెంట్ ఫ్లాట్ అద్దె కోసం, లక్ష రూపాయలు. మళ్ళీ 5 వేలు ఖర్చుల కోసం కూడా జీవో నెంబర్ : 1741. దాడిశెట్టి రాజా ఉండటానికి, బెజవాడలో ఒక అపార్ట్ మెంట్ ఫ్లాట్ అద్దె కోసం, లక్ష రూపాయలు. మళ్ళీ 5 వేలు ఖర్చుల కోసం కూడా జీవో నెంబర్ : 1743. పిన్నెల్లి రామకృష్ణా రెడ్డి ఉండటానికి, బెజవాడలో ఒక అపార్ట్ మెంట్ ఫ్లాట్ అద్దె కోసం, లక్ష రూపాయలు. మళ్ళీ 5 వేలు ఖర్చుల కోసం కూడా సాక్షిలో పని చేసే ఉద్యోగులకు, ప్రభుత్వం నుంచి జీతాలు, సలహాదారుడుసజ్జలకు ఇంట్లో టీ కప్పులు కొనుక్కోవటానికి రూ.1.50 లక్షలు,సజ్జలకు ఇంట్లో ఫర్నిచర్ కొనుక్కోవటానికి రూ.3 లక్షలు ఖర్చు చేసి ప్రజల సొమ్ముతో ఇన్ని రకాలు అవసరాలు తీర్చుకున్న మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి దగ్గర నుంచి ప్రభుత్వానికి వసూలు చేయాలని పత్రిక పూర్వకంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని జిల్లా బీసీ సెల్ అధికార ప్రతినిధి లక్ష్మయ్య కోరుతున్నారు.

## అన్నక్యాంటీన్ పరిసరాల్లో సిసి కెమెరాలను ఎప్పటికప్పుడు తనిఖీ చేస్తూ ఉండాలి -కమిషనర్ పులి శ్రీనివాసులు



**పెన్ పవర్, గుంటూరు, జూన్. 30**
అన్నక్యాంటీన్లలో మౌలిక వసతులపై నోడల్ అధికారులు దృష్టి సారించాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదేశించారు. సోమవారం చుట్టగుంట సెంటర్ లోని అన్న క్యాంటీన్ ని కమిషనర్ పరిశీలించి, ఆహారం తీసుకుంటున్నవారితో మాట్లాడి సిబ్బందికి తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, నగరంలోని అన్న క్యాంటీన్లలో సమగ్ర మౌలిక వసతులు ఉండేలా నోడల్ అధికారులు ఇంజినీరింగ్, ప్రజారోగ్య అధికారులతో సమన్వయం చేసుకోవాలన్నారు. ప్రధానంగా లైట్లు, త్రాగునీరు, పారిశుధ్యంపై దృష్టి సారించాలని ఆదేశించారు. క్యాంటీన్ పరిసరాల్లో సిసి కెమెరాలను ఎప్పటికప్పుడు తనిఖీ చేస్తూ, వర్కింగ్ కండిషన్ లో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజలు కూడా క్యాంటీన్ సిబ్బందికి సహకరిస్తూ, నిర్దేశిత విధానంలో ఆహారం తీసుకోవడం, తిన్న ప్లేట్ లు పెట్టడం చేయాలన్నారు.

# వార్డుల్లో అభివృద్ధి పనులు చేపట్టాలి

## సాదాసీదాగా ముగిసిన కౌన్సిల్ సమావేశం

**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, జూన్ 30 :**



మున్సిపల్ సాధారణ సమావేశం సాదాసీదాగా ముగిసింది. సోమవారం మైలవరపు గుండయ్య కౌన్సిల్ హాలులో మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని అధ్యక్షత ప్రారంభమైంది. పలువురు కౌన్సిలర్లు తమ వార్డుల్లో అభివృద్ధి పనులు చేపట్టడం లేదని నిలదీశారు. పట్టణంలో కొన్ని వార్డుల్లో అభివృద్ధి పనులకు టెండర్లను ఆహ్వానించామని, మరికొన్ని వార్డుల్లో పిలవాల్సి ఉందని మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని అన్నారు. మునిసిపల్ వైస్ చైర్మన్ వలేటి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ గతం నుంచి ఎన్నో సార్లు చెబుతున్నా పట్టణంలోని మురుగు గణపవరం వ్యవసాయ భూముల్లోకి వస్తుందని ఆరోపించారు. ఇందుకు కారణం ప్రధాన కాల్వల్లో పూడికలు తీయటం లేదని, దీన్ని సరిచేయాలని కోరారు. కౌన్సిలర్ శ్రీ లక్ష్మీ మాట్లాడుతూ విశ్వనాధ్ సెంటర్లో బస్ షెల్టర్ ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి వార్డుకి రూ. 5 లక్షలు ఇస్తామని చెప్పారు. ఇంతవరకు ఇవ్వలేదని కౌన్సిలర్ వి. కోటా నాయక్ ప్రశ్నించారు. పదో వార్డు బేరింగ్ మౌలాలి మాట్లాడుతూ ఆయా వార్డులో పనులు పెట్టేటప్పుడు చెప్పాలని, అమృత పథకం స్కీం పరిస్థితి ఏంటి అని నిలదీశారు. కళామందిర్ థియేటర్ ఎదురుగా ఉన్నటువంటి షాపులు పరిస్థితి అర్థం కావడం లేదని, మంచి నీటి ట్యాంకర్లు అద్దెకు తీసుకురావాల్సిన పరిస్థితి ఎందుకు వచ్చిందన్నారు. పైపు లైన్ లీకేజీలు ఎందుకు ఎక్కువగా వస్తున్నాయని వెల్లడించారు. కౌన్సిలర్ కునాల ప్రమీల మాట్లాడుతూ పాత విజయ బ్యాంకు పక్కన ఉన్న రోడ్డు అంతా గుంతల మయంగా ఉందని తక్షణమే బాగు చేయాలన్నారు వీటి పైన మున్సిపల్ కమిషనర్ పి. శ్రీహరి, డిఈ రహీం మాట్లాడుతూ అమృత పథకం స్కీమ్ వారికి రూ.4 కోట్లు చెల్లించాల్సి ఉందన్నారు. కొన్నిచోట్ల రోడ్లు పగలగొట్టారు. వారి చేత బాగు చేయించటమే కాకుండా పట్టణములోని పలు ప్రాంతాల్లో గుంతలను పుడిచే విధంగా చేస్తామన్నారు. ఉన్నటువంటి ట్రాక్టర్లు రిపేరు రావడం వల్లన అద్దెకు మంచినీటి ట్రాక్టర్లకు తీసుకుంటామని తెలిపారు. షాపులకు వేలంపాటలు నిర్వహించామన్నారు. కౌన్సిలర్లు చెప్పిన పనులు చేసేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. కౌన్సిలర్ యడ్ల ఇందిరా మాట్లాడుతూ తమ వార్డులో పనులు పెట్టలేదని, కుక్కల బెడద ఎక్కువగా ఉందని తెలిపారు.కౌన్సిలర్ జంగా సుజాత మాట్లాడుతూ తమ వార్డులోని కొండ్రుపాడు రోడ్డు వేయలేదని గతంలో ఈ విషయం చెప్పి ఉన్నామని తెలిపారు. ఈ విషయమై మున్సిపల్ కమిషనర్, డి ఈ మాట్లాడుతూ కుక్కల బెడద నివారించే విధంగా చేస్తామని, త్వరలోనే ఆ రెండు వార్డుల్లో ఉన్నటువంటి పనులకు టెండర్లను పిలుస్తామన్నారు. అనంతరం ఎజెండాలోని అన్ని అంశాలు ఆమోదిస్తున్నట్లు ప్రకటించి, చైర్మన్ సభ ముగించారు.

# విద్యతోనే సమాజంలో అభివృద్ధి సాధ్యం..యాగంటి మల్లికార్జున రావు



**మాచర్ల జూన్ 30 (పెన్ పవర్)**
మాచర్ల పట్టణం నెహ్రూ నగర్ (వీరభద్రపురం) ఎలిమెంటరీ స్కూల్ హెచ్ఎం గాదే కిరీట్ రెడ్డి రిటైర్డ్ ఫంక్షన్ కు హాజరై కిరిట్ రెడ్డి ని ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసి విద్యార్థి విద్యార్థులు కూటమి ప్రభుత్వం తరపున అందిస్తున్న స్కూల్ బ్యాగ్స్ మరియు పుస్తకాలను పంపిణీ చేసిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాచర్ల మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ శ్రీ యాగంటి మల్లికార్జున రావు. మాట్లాడుతూ విద్యాశాఖ విద్యాశాఖ మంత్రిగా బాధ్యతలు తీసుకున్న నారా లోకేష్ వైసీపీ ప్రభుత్వంలో నిర్వీరమైన విద్యారంగాన్ని అభివృద్ధి బాటలో పట్టిస్తూ స్కూల్స్ మరియు కాలేజీలకు మౌలిక వసతులు కల్పించి విద్యా రంగా అభివృద్ధికి నూతన నాంది పలికారు తెలుగుదేశం పార్టీ యువ నాయకులు యువగళం రథసారధి నారా లోకేష్ బాబు అని కొనియాడారు. ప్రభుత్వ స్కూళ్లలో చదివే విద్యార్థి విద్యార్థులకు స్కూల్స్ ఓపెనింగ్ రోజే పాఠ్యపుస్తకాలు మరియు బ్యాగ్స్ అందించిన ఘనత నారా లోకేష్ బాబు కి చెందిందని వెల్లడించారు. విద్య ద్వారానే పేదరిక నిర్మూలన సాధ్యం ఇంట్లో ఎంత మంది పిల్లలు ఉంటే అందరూ చదవాలి అనేది మన కూటమి ప్రభుత్వ లక్ష్యం అని వెల్లడించారు... తల్లికి వందనం పథకం కూటమి ప్రభుత్వం ఏర్పడిన తొలి ఏడాదిలోనే తల్లికి వందనం పథకానికి శ్రీకారం చుట్టాం... చంద్రబాబు సూపర్ సిక్స్ లో ప్రధానమైన హామీ తల్లికి వందనం. ఈ తల్లికి వందనం ద్వారా 8,745 కోట్ల రూపాయలను 67,27,000 విద్యార్థుల తల్లుల అకౌంట్లలో జమచేయడం జరిగింది...అర్హులు ఎంతమంది ఉన్నా సాయం అందించేందుకు కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉంది అని వెల్లడించారు. ప్రభుత్వ స్కూల్ మరియు జూనియర్ కళాశాలలో చదివే విద్యార్థి విద్యార్థులకు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం పథకం ద్వారా సన్న బియ్యంతో రుచికరమైన భోజనం అందిస్తున్న ఘనత దేశం మొత్తం మీద ఒక్క నారా లోకేష్ బాబు మాత్రమే అని వెల్లడించారు... నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు మరియు మాచర్ల నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ జూలకంటి బ్రహ్మానందరెడ్డి సహకారంతో మాచర్ల మండలం తాళ్లపల్లి గ్రామం దగ్గర కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన సెంట్రల్ స్కూల్ ఏర్పాటు కాబోతుంది అని వెల్లడించారు. జూలై 5న పేరెంట్స్, టీచర్స్ మీటింగ్ పెట్టబోతున్నాం. ఆ సమావేశంలో తల్లిని ఎలా గౌరవించాలి, ఎలా ఆశీర్వాదం తీసుకోవాలో నేర్పించేలా చర్యలు తీసుకుంటాం. సమాజంలో మార్పు తీసుకొచ్చేందుకు ప్రయత్నం చేస్తున్నాం. సమాజంలో మహిళ గౌరవాన్ని నిలబెట్టడమే లక్ష్యంగా మన కూటమి ప్రభుత్వం ముందుకెళ్తుందని యాగంటి మల్లికార్జునరావు వెల్లడించారు.. దేశం లో ఏ రాష్ట్రం ఇవ్వని విధంగా 64 లక్షల మందికి పింఛన్లు ఇస్తున్నాం. ఏడాదిలో రూ.34 వేల కోట్లు అందించాం. మత్స్యకార భరోసా కింద రూ.250 కోట్లు ఇచ్చాం.దీపం-2 పథకం కింద ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నాం..16,347 ఉపాధ్యాయ పోస్టులకు నోటిఫికేషన్ కూడా ఇచ్చాం.

**ఎక్కడా పొరపాట్లు దొర్లకుండా పరీక్షలు నిర్వహిస్తున్నాం...**

204 అన్నా క్యాంటీన్లు ఏర్పాటు చేసి రూ.5లకే పేదవాడి ఆకలి తీరుస్తున్నాం. వచ్చే నెల కేంద్రం పీఎం కిసాన్ ఇస్తుంది... అదే రోజున రాష్ట్రం తరపున అన్నదాత సుఖీభవ పథకం డబ్బులు కూడా రైతులకు ఇస్తాం. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పిస్తున్నాం. అర్చకులకు రూ.15 వేలు, నాయీ బ్రాహ్మణులకు రూ.15 వేలు, పాస్టర్లకు రూ.5వేలు, ఇమామ్ మౌజన్లకు రూ.5 వేలు, రూ.10 వేల చొప్పున గౌరవ వేతనం అందిస్తుంది మన కూటమి ప్రభుత్వమని యాగంటి మల్లికార్జున రావు గారు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కెసిపి సిమెంట్ చీఫ్ జనరల్ మేనేజర్ రమణ, ఎలక్ట్రికల్ డీజీఎం రామకోటేశ్వరరావు, నూటన్స్ కాలేజీ కరస్పాండెంట్ జొన్న శ్రీనివాస్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ కూనిశెట్టి వెంకటేశ్వర్లు, బిజెపి నాయకులు నాసరయ్య, తిక్క కొండలు, దుర్భాగుల ప్రసాద్ రావు,గోలి వెంకటేశ్వర్లు మరియు స్కూల్ టీచర్స్ మరియు విద్యా కమిటీ చైర్మన్ పాల్గొన్నారు.

# 3 మోటారు సైకిళ్ళు స్వాధీనం

## -ఇరువురు ఆరెస్టు డిఎస్పి బి జగదీష్



**మాచర్ల జూన్ 30 (పెన్ పవర్)**
పట్టణ పరిధిలో ఇరువురు దొంగలను అరెస్టు చేసి 3 మోటారు సైకిళ్ళను స్వాధీనం చేసుకున్నట్లు గురజాల డిఎస్పి బి జగదీష్ తెలిపారు. రూరల్ సర్కిల్ పోలీసు స్టేషన్ కార్యాలయ ఆవరణలో సోమవారం సాయంత్రం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో డిఎస్పి బి జగదీష్ మాట్లాడుతూ ఈ నెల 27వ తేదిన 12వ వార్డుకు చెందిన మంజుల దాసు తన మోటారు సైకిలును ఇంటి ముందర పార్క్ చేసి తెల్లవారి చూడగా బైక్ కనిపించలేదన్నారు. అతను తెలిసిన ప్రాంతాల్లో వెతికి దొరకకపోవటంతో తన బైకు దొంగతనానికి గురైనట్లు భావించి ఆదివారం ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. అర్బన్ సిఐ ప్రభాకరరావు, ఎస్ జి సంధ్యారాణిల ఆధ్వర్యంలో రెండు టీమ్స్ గా ఏర్పడి పట్టణంలోని 180 సిసి కెమెరాల్లో 100 కెమెరాలను పరిశీలన చేసినట్లు తెలిపారు. సిసి కెమెరాల ఆధారంగా సోమవారం ఉదయం పార్క్ సెంటర్లో సంచరిస్తున్న మాచవరం మండలం, గంగిరెడ్డిపాలెంకు చెందిన మల్లెల దేవకుమార్, ముందలపాటి గోపిక్రిష్టలను విచారించి. అరెస్టు చేసి వారి వద్ద నుండి 5 బైకులను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఆరెస్టు అయిన ఇరువురిని కోర్టులో హాజరు పర్చగా న్యాయమూర్తి వారికి రిమాండ్ కు విదించినట్లు తెలిపారు. ఇరువురు దొంగల నుండి బైడులను కొనుగోలు చేసిన కొనుగోలుదారులను గుర్తించినట్లు తెలిపారు. వారు పరారిలో ఉన్నట్లు తెలిపారు. రిసివర్స్ కోసం గాలింపు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. అర్బన్ సిఐ, అర్బన్ ఎస్సు, సిబ్బంది ప్రభుదాసు, రఫీలను అభినందించి రివార్డుల కోసం సిఫార్స్ చేస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో అర్బన్ సిఐ పి ప్రభాకరరావు, రూరల్ సిఐ సఫీజా బాషా, సిబ్బంది ప్రభుదాస్ తదితరులు పాల్గొన్నారు.